ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 20-12-2025 పేజీలు : 16

## రైతన్నకు తప్పని యూరియా తిప్పలు



7 లో...

# సంచలన నిర్ణయం

## -ఆ పదవులు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ..

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) డిసెంబర్ 19 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (%ూాజూ%) చైర్మన్లు, డైరెక్టర్లతో కూడిన పాలకవర్గాలను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు తొమ్మిది జిల్లాలకు చెందిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల (%ఐజజదీ%) పాలకవర్గాలను కూడా తొలగిస్తూ శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని సహకార రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి.



15 లో...

ప్రగతి నగర్ పార్కులో అక్రమ నిర్మాణాల తొలగింపునకు

## హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు

సర్వే నంబర్లు 178, 179లోని పార్కును పరిరక్షించాలని డిమాండ్ చేసిన ఆకుల సతీష్ టీమ్





9 లో...

శేరిగూడ ఎన్నికల అవకతవకలపై

## హైకోర్టులో పిటిషన్




- జనవరి 6కు విచారణ వాయిదా

7 లో...

## ఏసీబీ వలలో వ్యవసాయ శాఖ అధికారి

వనపర్తి, ప్రతినిధి : ఏసీబీ వలలో వనపర్తి జిల్లా వ్యవసాయ అధికారి చిక్కారు. యూరియా కేటాయింపులకు సంబంధించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్ ఓ డీలర్ వద్ద నుంచి రూ.20వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో గతంలో రూ.10వేలు లంచం తీసుకున్నాడు. తాజాగా మిగిలిన రూ.10వేలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారి ఆ డీలర్ ను ఒత్తిడి చేయడం మొదలు పెట్టాడు. ఆ డీలర్ తప్పని పరిస్థితిలో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచనలు సలహాలతో సాయంత్రం వ్యవసాయ డీలర్ శుక్రవారం శాఖ అధికారికి రూ.10వేలు ఇస్తుండగా.. అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు రూ.10వేలు స్వాధీనం చేసుకొని విచారణ చేపడుతున్నారు.



## ఆర్ఎంసి అక్రమ ప్లాంట్ నిర్మాణం



3 లో...





భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు

## ఘన స్వాగతం

పలికిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

8 లో...

శాంక్టమ్ హోమ్స్ యాజమాన్యంపై శాంక్టమ్ హోమ్స్ యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు

## కఠిన చర్యలు తీసుకోవాలి

చనిపోయిన కార్మికుడి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

3 లో...

# ప్రధాన రహదారిపై గుంతలను మొరంతో పూడ్చి మానవత్వం చాటుకున్న

## జిల్లా బిజేపి మాజి అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి



అలంపూర్ డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర) అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి, అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల వద్దకు చేరుకుని, గుంతలను మొరంతో పూడ్చుతూ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసన తెలిపారు. ఈసందర్బంగా ఎస్. రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి గుంతలతో నిండిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే గుంతలు నీటితో నిండిపోతున్నాయి. రోడ్డు ఎక్కడ ఉందో, గుంత ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి నెలకొని ప్రజలు నిత్యం ప్రమాదాల మధ్య ప్రయాణం చేయాల్సి వస్తోందని అన్నారు.ప్రధాన రహదారి అయినప్పటికీ ప్రభుత్వం, సంబంధిత ఆర్ & బీ శాఖ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఈ రహదారిపై ద్విచక్ర వాహనదారులు, స్కూల్ పిల్లలు, వఅద్ధులు, అత్యవసర వాహనాలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం ప్రజల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలుస్తోందని అన్నారు.ఈ దయనీయ పరిస్థితికి పూర్తి బాధ్యత ఆర్ & బీ శాఖతో పాటు పర్యవేక్షణ చేయాల్సిన ప్రస్తుత ప్రభుత్వానిదే, ఏదైనా ప్రమాదం జరిగితే దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని భారతీయ జనతా పార్టీ తరఫున ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని తెలిపారు. వెంటనే ప్రధాన రహదారిని పరిశీలించి, నాణ్యమైన పనులతో శాశ్వత మరమ్మతులు చేపట్టాలి,లేనిపక్షంలో ప్రజల తరఫున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని స్పష్టంగా చేశారు.ప్రజల ప్రాణాలు చౌక కాదు. బాధ్యత మరచిన ప్రభుత్వాన్ని ప్రజల తరఫున తప్పకుండా ప్రశ్నిస్తామని అన్నారు.ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూడలేక, నిరసనగా గుంతలను మొరంతో నింపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, కిసామోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ బీమ్సేన్ రావు, చిన్న శంకరయ్య, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, వీరయ్య చారి, ఖుషి, నరసింహులు, బసన్న గౌడ్, రాజశేఖర్, రఘు, చిట్టి బాబు, సురేష్, తదితరులు పాల్గన్నారు.

# గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

## ప్రిన్సిపాల్ కే. రామాంజనేయుడు



అలంపూర్ డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర) : ఎర్రవల్లి గురుకుల పాఠశాలలో 5 వ తరగతి నుండి 9 వతరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల ఐజ ప్రిన్సిపాల్ కే. రామాంజనేయుడు ఒకప్రకటనలో తెలిపారు. ఎస్ సి.ఎస్ టి. బిసి, జనరల్ గురుకుల పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం లో 5 వతరగతి నుండి 9 వతరగతి వరకు 2026-2027 సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2025 డిసెంబర్ 21 నుండి 2026 జనవరి 21 వరకు అన్ లైను లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దీనికి సంబందించిన ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22 న ఉదయం 11 నుండి 1 వరకు ఉంటుంది. ఆధార్ కార్డు, కులం ,ఆదాయం ధ్రువపత్రాలను, పాస్ ఫొటో విద్యార్థి సంతకం ను మీ సేవ కేంద్రం లో ఇచ్చి దరఖాస్తు చేసుకోవాల్సింది గా తెలియచేసారు.

# అన్నారం సర్పంచ్ సొంత నిధులతో రోడ్డు విస్తరణకు శ్రీకారం



తుంగతుర్తి డిసెంబర్ 19( విజన్ ఆంధ్ర) : అన్నారం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు అన్నారం క్రాస్ రోడ్డు నుంచి అన్నారం గ్రామం వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర రోడ్డు వెంబడి ఉన్న చెట్లను తొలగిస్తూ విస్తరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ ఎజెండాలోని మొట్టమొదటి కార్యక్రమంగా ఈ పనులను చేపట్టడం విశేషం.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సరితతో పాటు వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు, సుకన్య, జానకమ్మ, శ్యామ్, ఉమా, ప్రవీణ్, లావణ్య, సోమయ్య, చిరంజీవి పాల్గన్నారు. అలాగే గ్రామ ముఖ్యులు మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, మట్టపెల్లి వెంకట్, తన్నీరు యాదగిరి, మాజీ సర్పంచ్ చిత్తలూరి సోమశేఖర్, పోతరాజు, రాములు, నరేష్, సతీష్, మహేష్, కృష్ణ, రాయుడు, వీరయ్య, శ్రీకాంత్, గణేష్, రాజు, సోమయ్య తదితరులు హాజరయ్యారు.

గ్రామ అభివఅద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ సహకారం అందించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివఅద్ధి సాధ్యం

## ఏఐసిసి కార్యదర్శి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి బారీగా చేరికలు



అలంపూర్ డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర) నా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి మంచి మెజారిటీతో గెలుపొందిన అనసూయమ్మ రాజేష్ , ఉప సర్పంచ్ దర్శ,ఉండవేల్లి మండలం మారమునగాలా1లో ఇండిపెండెంట్ సర్పంచు అభ్యర్థిగా గెలిచిన రాంబాబు,ఉపసర్పంచ్ టి అంజనేయులు,శుక్రవారం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఆనంతరం ఎర్రవల్లి మండలం బట్లదిన్నె గ్రామంలో ఏఐసిసి కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ బలపరిచిన అభ్యర్థి దేవమ్మ సర్పంచ్ గా గెలిచిన సందర్బంగా వారిని పూలమాల వేసి శాలువ తో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జై చంద్ర రెడ్డి, ఇటిక్యాల మండల అధ్యక్షులు రుక్మానందరెడ్డి , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



అలంపూర్ డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర) మానవపాడు: పేద ప్రజలకు అండగా రాజ్ కుమార్ ఫౌండేషన్ నిలుస్తున్నదని కర్నూల్ పోలీసు బెటాలియన్ స్పెషల్ డిఎస్పి మహబూబ్ బాషా తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో రాజ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజ్ కుమార్ జన్మదిన సందర్భంగా కంప్యూటర్తో ఉచిత కంటి వైద్య పరీక్షలు శిబిరానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి పాల్గని ప్రారంభించారు. రాజ్ కుమార్ ఫౌండేషన్ పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నదని ప్రశంసించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకురాలు రత్నకుమారి మాట్లాడుతూ తెలిపారు. తమ తమ్ముడు రాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా దాతల సహాయ సహకారాలతో కంప్యూటర్తో రుచిత కంటి పరీక్షలు నిర్వహించి 20 మందికి కంటి అద్దాలు అందజేయడం జరిగిందన్నారు. అలాగే ఒంటరి మహిళలకు 40 మందికి, ఇద్దరు పాస్టర్లకు దుస్తులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 120 మందికి భోజన వసతి కల్పించారు.

# మారమునగాల సర్పంచ్ ని సన్మానించిన మాజీ జడ్పీటిసి. వడ్డేపల్లి శ్రీనివాసులు

అలంపూర్ డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర : ఉండవెల్లి మండలం మారమునగాల గ్రామ సర్పంచ్ నాయకి రాంబాబు ని, ఉప సర్పంచ్ ఆంజనేయులు ని మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి శ్రీనివాసులు సర్పంచ్ ని గ్రామ అభివఅద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారమునగాల గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గన్నారు.



# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా



పెన్ పహాడ్, డిసెంబర్ 19( విజన్ ఆంధ్ర ) : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన మండల బీ ఆర్ఎస్ నాయకుడు. మాజీ మార్కెట్ డైరెక్టర్ యగ్గడి మురళి మనోహర్. బీ ఆర్ యస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా శుక్రవారం ఆయన ప్రకటించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... సూర్యాపేట ఎమ్మెల్యే గుంటగండ్ల జగదీశ్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్ . మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం. ఆదేశానుసారం..... అన్నారం బ్రిడ్జి .గ్రామపంచాయతీ సర్పంచ్ గా బీ ఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేశానని తెలిపారు . మా గ్రామంలో బీ ఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి కొంతమంది నాయకులు నాకు ఓట్లు వేయించకుండా. నా ప్రత్యర్థి అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించారు. నేను ఓడిపోవడానికి కారకులయ్యారు. ఈ విషయం. ఎమ్మెల్యే. మండల కమిటీ దఅష్టికి తీసుకు వచ్చినప్పటికీ. నా ఓటమికి కారకులైన వారిపై ఏలాంటి చర్య తీసుకోలేదు. కావున నేను మనస్థాపంతో. బీ ఆర్ఎస్ మండల కమిటీకి. బీ ఆర్ యస్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. అని ఆయన తెలిపారు.

## ముస్లిం మహిళ హిజాబ్ ను బలవంతంగా తొలగించిన బీహార్ సిఎం నితీష్ కుమార్ పై కేసు నమోదు చేయాలి



### ముస్లిం మహిళ లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన

### ఎస్సై కు ఫిర్యాదు చేసిన ముస్లిం సోదరులు

హుజూర్ నగర్ డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : హుజూర్ నగర్ ముస్లిం సోదరులు శుక్రవారం పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేసి ఎస్సై కు ఫిర్యాదును అందజేశారు ఈ సందర్భంగా పలువురు ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి. అజీజ్ పాషా

ఎంఏ అబ్దుల్ మజీద్,ఎస్.కె మన్సూర్ అలీలు మాట్లాడుతూ

రాజ్యాంగబద్ధమైన బీహార్ రాష్ట్ర ముఖ్యం మంత్రి పదవిలో ఉన్న నితీష్ కుమార్ ఈనెల 15 తేదీన బీహార్ రాష్ట్రం పాట్నాలో ఆయుష్ డాక్టర్ నియామక పత్రాలు అందజేయు

ప్రభుత్వ కార్యక్రమంలో ఒక యువ ముస్లిం మహిళ డాక్టర్ యొక్క నకాబ్,హిజాబ్ ను ముఖ్యమంత్రి లాగే ప్రయత్నిస్తూ హిజాబ్ ను కిందికి లాగినాడు ఒక ముస్లిం మహిళను కించపరిచి హేళన చేసినాడ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పదవిలో ఉండి విచక్షణ మరచి చట్టాన్ని,రాజ్యాంగ నియమ నిబంధనల సూత్రాలను భారత రాజ్యాంగంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలోని ఆర్టికల్ 29 ని మైమరచి కావాలని దురుద్దేశంతో ఇట్టి చర్యలకు పాల్పడి ముస్లిం మహిళా సమాజాన్ని కించపరిచిన సీఎం నితీష్ కుమార్ ఆయన మానసిక ఆరోగ్యం పై పలు అనుమానాలు ఉన్నాయని వారు అన్నారు భారత రాజ్యాంగంలో మతా,వాక్కు వస్త్రాదరణ స్వేచ్ఛను కలిగి ఉన్నప్పటికీ

నితీష్ లాంటి నాయకుల వలన రాజ్యాంగం ఉన్నత స్థితిని అస్తిత్వాన్ని కోల్పోతుందని మత విద్వేషాలను రెచ్చగొట్టాడు ముస్లిం మహిళ లోకాన్ని చులకన చేస్తూ స్టేజ్ మీద ఉన్న మిగతా నాయకులు నవ్వుతూ హేళన తో అనుచిత గా ప్రవర్తించిన నితీష్ కుమార్ పై వెంటనే చట్టపరిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని అలాగే ముస్లిం మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలనీ ముస్లిం సోదరులు డిమాండ్ చేస్తూ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పెద్దలు,నాయకులు అబ్దుల్ ఖాదర్ సాబ్,రహీం భాయ్,జాకీర్ భాయ్ సిరాజ్,నాగుల్ మీరా,ఖయ్యూం ఇబ్రహీం,సోహెల్,ఖాదర్ భాయ్,రషీద్ భాయ్,రియాజ్,జానీ భాయ్,చోట షఫీ,జానీ మియా,ఇమ్రాన్ అలీ లతీఫ్ తదితరులు పాల్గన్నారు.

## శాంక్టమ్ హోమ్స్ యాజమాన్యంపై శాంక్టమ్ హోమ్స్ యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు

# కఠిన చర్యలు తీసుకోవాలి

### చనిపోయిన కార్మికుడి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

శంకర్ పల్లి, డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర): శంకర్పల్లి పట్టణ కేంద్రంలో శాంక్టమ్ అపార్ట్మెంట్స్ హోమ్స్ వద్ద నిన్న జరిగిన ప్రమాదంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు మఅతి చెందాడు విషయం తెలుసుకున్న సిఐటియు నాయకులు ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లి కార్మికులతో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ శంకర్పల్లి పట్టణ కేంద్రంలో శాంక్టమ్ హోమ్స్ కార్మికుల రక్షణ కోసం హెల్మెట్స్, సేఫ్టీ బెల్ట్, ఇతర పరికరాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదం జరిగిందా ప్రమాదం ఎలా జరిగింది అనే విషయంలో కార్మిక శాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి శాంక్టమ్ హోమ్స్ యాజమాన్యంపై కార్మిక చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకొని మఅతుని కుటుంబానికి న్యాయం చేయాలని కార్మిక శాఖ అధికారులను డిమాండ్ చేశారు అలాగే అపార్ట్మెంట్స్ యాజమాన్యం చనిపోయిన కార్మికుని కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు శంకర్పల్లి, మోకిలా పరిధి లోని అపార్ట్మెంట్స్ విల్లాస్ యాజమాన్యాలు 1979 అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టానికి విరుద్ధంగా కార్మికులతో పని చేయిస్తూ వారికి ఎలాంటి భద్రత లేదని అన్నారు మోకిలా శంకర్పల్లి పరిధిలో అనేక ప్రమాదాలు జరిగిన కార్మిక శాఖ అధికారులు ప్రభుత్వాధికారులకు చీమకుట్టినట్లయిన లేకపోవడం సరైనది వెంటనే కార్మిక శాఖ అధికారుల స్పందించి శాంక్టమ్ హోమ్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు శంకర్పల్లి మండల కన్వీనర్ బోడ మల్లేష్ కార్మికులు తదితరులు పాల్గన్నారు శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి



## రైతులకు ఫర్టిలైజర్ బుకింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన. వ్యవసాయ అధికారి సలావుద్దీన్



గంభీరావుపేట డిసెంబర్ 19 ( విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండలంలో ని గంభీరావుపేట, నర్మల, దమ్మన్నపేట, మల్లారెడ్డిపేట, సముద్ర లింగాపూర్ గ్రామాలలోని రైతు వేదికలలో ఫర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేసే విధానాన్ని రైతులకి మండల వ్యవసాయ అధికారి ఎండి. సలావుద్దీన్, శుక్రవారం వివరించడం జరిగింది. ఈ యాప్ లో సమీప డీలర్ల వద్ద జిల్లా స్థాయిలో ఎన్ని యూరియా బస్తాలు ఉన్నాయో రైతులు చూసుకునే సౌలభ్యం కలదు. ఈ యాప్ లో రైతులు తమ పంట వివరాలు సాగు విస్తీర్ణం నమోదు చేసిన వెంటనే యూరియా పరిమాణం స్వయంచాలకంగా లెక్కింపబడుతుంది అని,. బుకింగ్ పూర్తయిన వెంటనే బుకింగ్ ఐడి లభిస్తుంది. ఆ ఐడి చూపించి యూరియాను పొందవచ్చు. ముందస్తు బుకింగ్స్ సౌకర్యంతో పాటు అనుకూలమైన డీలర్ ను ఎంపిక చేసుకోవచ్చు. ఈ అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ ఏఈవోలు సాయి ప్రవీణ్, ముకుంద్,, సందీప్, అజయ్ తో పాటు, డీలర్లు, రైతులు పాల్గన్నారు.

# ఆర్ఎంసి అక్రమ ప్లాంట్ నిర్మాణం !!

నందిగామ:డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర న్యూస్) : పట్టణ కేంద్రానికి మరియు గ్రామీణ ప్రాంతాలకు మధ్యలో ఉండే పరివర్తన ప్రాంతంలో ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా నిర్మిస్తున్న ఓ ఆర్ఎంసి ప్లాంట్ నిర్మాణంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పెరి అర్బన్ జోన్ పరిధిలోకి వచ్చే ఇలాంటి ముఖ్యమైన ప్రాంతాల్లో అసలు ఆర్ఎంసి ప్లాంట్ ఎలా ఏర్పాటు చేస్తారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చాంద్రాయన్ గూడ గ్రామ శివారులో పెరి అర్బన్ జోన్ పరిధిలో నిబంధనలకు వ్యతిరేకంగా ఆర్ఎంసి ప్లాంటును ఏర్పాటు చేస్తుండడంపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. చంద్రాయన్ గూడలో చల్లా కీర్తి రెడ్డి (ప్రొడ్యూసర్ కీర్తిశేషులు దుష్యంత్ రెడ్డి సతీమణి)శుక్రవారం మీడియా ముందు ఆర్ఎంసి ప్లాంట్ అక్రమ నిర్మాణంపై పలు వివరాలు అందించారు. చంద్రాయన్ గూడ గ్రామ శివారులోని సర్వే నంబర్ 1431/ఎఎ లో సుమారు 6 ఎకరాల 26 గుంటల భూమి వ్యవసాయ క్షేత్రం తమది ఉందని చంద్రాయన్ గూడ గ్రామానికి ఆనుకొని ఉన్న ఈ క్షేత్రం వెనకాలే పెరి అర్బన్ జోన్ లో గుట్టు చప్పుడు కాకుండా ఆర్ఎంసి ప్లాంటును సుదర్శన్ రెడ్డి (సర్వే నంబర్ 1435) అనే వ్యక్తి స్థలం లీజుకు ఇచ్చారని ఇది పూర్తిగా వ్యవసాయ భూములకు ఎంతమాత్రం క్షేమం కాదని తెలిపారు. ముఖ్యంగా చాంద్రాయన్ గుడా గ్రామంతో పాటు పక్కనే పురవిదా వెంచర్ ఉందని భవిష్యత్తులో ఈ ప్లాంట్ ద్వారా అనేక వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు అయితే గ్రామ ప్రజలతో





పాటు తమ వ్యవసాయ క్షేత్రంలో కూడా పంటలకు విఘాతం కలుగుతుందని,వ్యవసాయ ప్రయోజనాలు దెబ్బతింటాయని అదేవిధంగా దుమ్ము ధూళి వాతావరణ కాలుష్యం మరియు నీటి కాలుష్యం జరుగుతుందని బాధితులు పేర్కొంటున్నారు. రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారికి, అదేవిధంగా నందిగామ మండల తహాసిల్దార్ కు ఆర్ఎంసి ప్లాంట్ నిలుపుదల కోసం ఈనెల 16వ తేదీన ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగు చూసింది.

**!! వ్యవసాయ ప్రయోజనాలు కాపాడండి॥ చల్లా కీర్తి రెడ్డి !!**

పెరి అర్బన్ జోన్ లో ఉన్న భూములలో నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వ ఆదేశాలు భేఖాతారు చేస్తూ ఆర్ఎంసి ప్లాంటును అక్రమంగా నిర్మిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని చల్లా కీర్తిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ప్లాంట్ వల్ల భవిష్యత్తులో అనేక వాతావరణ కాలుష్యాలు ఏర్పడి వ్యవసాయ ప్రయోజనాలు దెబ్బ తినడమే కాకుండా దుమ్ము ధూళితో పాటు భూగర్భ జలాలు కూడా దెబ్బతింటాయని ఆమె మీడియా ముందు వాపోయారు. అదేవిధంగా ప్రజలు నివసిస్తున్న నివాసాల మధ్య ఇలాంటి ఆర్ఎంసి ప్లాంటులు ఏర్పాటు సురక్షితం కాదని ఆమె తెలిపారు. ఈ ప్లాంట్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి ఇక్కడి నుండి ప్లాంటును ఎత్తివేయాలని లేకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆమె హెచ్చరించారు.

**!! ఇది దారుణం – న్యాయవాది జంగయ్య యాదవ్ !!**

పెరి అర్బన్ జోన్ లో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న ఆర్ఎంసి ప్లాంటును వెంటనే ఎత్తివేయాలని లేకపోతే దీనిపై న్యాయపరంగా చట్ట పరంగా చర్యలు వెదురుపాల్సి ఉంటుందని బాధితుల తరపు న్యాయవాది ఈ జంగయ్య యాదవ్ హెచ్చరించారు. సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తి ఆయన భూమిని ఇతరులకు లీజుగా ఇచ్చారని సదరు భూమిలో అక్రమంగా ఆర్ఎంసి ప్లాంట్ నిర్మాణం అవుతుందని ఇది చట్ట వ్యతిరేకమని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పెరి అర్బన్ జోన్ లో సి.ఎల్.యు (చేంజ్ ల్యాండ్ యూస్) ఉండాలని కానీ ఎలాంటి అనుమతులు పరిమితులు లేకుండానే అక్రమంగా ప్లాంట్ నిర్మిస్తున్నారని ఇది నిషిద్ధమని బాధితుల ఫిర్యాదులు పట్టించుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి వారితో పాటు అధికారులపై కూడా ఉన్నతాధికారుల ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ విషయాన్ని అధికారులతో పాటు నియోజక వర్గ ప్రజాప్రతినిధి కూడా ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



యాదాద్రి డిసెంబర్ 19 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన పటం వెంకటేశం అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి యువ నాయకులు చిట్టేడి అభితేజిరెడ్డి (నాని) పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చి రూ10 వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మధుర డైరీ పాల చైర్మన్ నిమ్మల స్వామి జాడ నవీన్ ఆముదం గణేష్ బోగారం దాసు మెరుగు ప్రమోద్ కుమార్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గన్నారు.

# బ్రాహ్మణపల్లి ఓటమెరుగని కుటుంబం....



నిజాంసాగర్/ డిసెంబర్ 19( విజన్ ఆంధ్ర ): నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ రాజకీయాల్లో అరుదైన విజయగాథ ఇది. బ్రాహ్మణపల్లి గ్రామంలో మొన్నటిదాకా భర్త వెంకటేశం ఉపసర్పంచ్‌గా సేవలందించగా, నేడు అదే కుటుంబం నుంచి అతని భార్య చంద్రకళ సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. వరుసగా ఎన్నికల్లో గెలుస్తూ ఓటమి ఎరుగని కుటుంబంగా పేరు సంపాదించారు. కాగా గ్రామంలో కొత్తగా జిపి ఏర్పాటైన రెండు పర్యాయాల నుండి కూడా టిఆర్ఎస్ జెండానే ఎగురుతుంది.

# పార్థివ దేహానికి నివాళులు



మండల కేంద్రంలో శుక్రవారం ఒగ్గు వెంకట్ రాములు ఆనారోగ్యంతో మఅతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు,పెన్ పహాడ్ సర్పంచ్ ఒగ్గు రవి మఅతుడు వెంకట్ రాములు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లుర్పించారు.అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గన్నారు.

# ధ్యానంతోనే మనసు ప్రశాంతత..

## ఘనంగా పిరమిడ్ ధ్యాన కేంద్రం 6వ వార్శికోత్సవం



సూర్యాపేట డిసెంబర్ 19 :(విజన్ ఆంధ్ర) ధ్యానంతోనే మనసు ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలని పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ అధ్యక్షులు తోట నాగమణి అన్నారు. సూర్యాపేట పిరమిడ్ ద్యాన కేంద్రం 6వ వార్శికోత్సవం సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. శ్వాసపై ధ్యాస ఉంచడమే ధ్యానమని అలాంటి ధ్యానమే మనసును ప్రశాంతంగా ఉంచుతుందన్నారు. నాది నీది అంటూ ఏది లేదని నాలుగు గోడలు తీసివేస్తే ప్రపంచమంతా మనదేనని అన్నారు. పిరిమిడ్ ధ్యాన కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో దాతల సహకారంతో బ్రహ్మర్షి పత్రిజీ సూచనలతో నిర్మించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ ద్యాన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఆర్టీసి ఉద్యోగి గరిణె ఏకాంబరం కుమారుడు గరిణె సాయికుమార్ ప్రదర్శించిన పేరిణి నఅత్యం, చిన్నారి అనన్య చేసిన హరిగిరినందిని పాట నఅత్యం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన కేంద్రం గౌరవాధ్యక్షులు కోటగిరి రాధాక్రిష్న, కార్యదర్శి గుండా వెంకటేశ్వర్లు, కోశాధికారి చందా విశ్వం, ఉపాధ్యక్షులు రవిచంద్ర, హరిప్రసాద్, దయాసాగర్ తదితరులు ఉన్నారు.

# ఘంటసాల సినీ ప్రియుల గుండెల్లో చిరస్మరణీయుడు..



సూర్యాపేట డిసెంబర్ 19:(విజన్ ఆంధ్ర) : గాన గంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల( ఘంటసాల వెంకటేశ్వరరావు) సినీప్రియ గుండెల్లో చిరస్మరణీయుడని శ్రీ జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక అధ్యక్షుడు జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాల భవన్ లో శ్రీ జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో ఘంటసాల 103వ జయంతి పురస్కరించుకొని ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి పాటల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అందరి కథానాయకుల సినీ పాటలకు తన గొంతుతో ప్రాణం పోసారని గుర్తు చేశారు. వేల పాటలను పాడిన ఘంటసాల పాట ఉన్నంతవరకు బ్రతికే ఉంటారని కొనియాడారు. తెలుగు చిత్రసీమ కాకుండా తమిళ కన్నడ చిత్రసీమతో పాటు పలు చిత్ర సీమలో తన గాత్రంతో కోట్లాదిమంది అభిమానులను సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పోటీలో పాల్గన్న పలువురు తమ పాటలతో పలువురికి ఆహ్లాదాన్ని పంచారు. కార్యక్రమంలో అధ్యక్షులు తోట నాగమణి, కోశాధికారి చందా విశ్వం, సెక్రటరీ గుండా వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు కోటగిరి రాధాకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ రవిచంద్ర, హరిప్రసాద్, దయాసాగర్,బాల భవన్ నిర్వాకులు బండి రాధాకృష్ణ రెడ్డి, హమీద్ ఖాన్, నాటక సమాజాల జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య పాల్గన్నారు.

# మండల పార్టీ అధ్యక్షులు భుక్య మంజు నాయక్ కు ఘన సన్మానం

**నూతనంగా ఎన్నికైన సర్పంచులను అభినందించిన మండల పార్టీ అధ్యక్షులు భుక్య మంజు నాయక్**

హుజూర్ నగర్ డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : మఠంపల్లి మండల వ్యాప్తంగా ప్రజల చేత నూతనంగా ఎన్నుకోబడి విజయం సాధించిన సర్పంచ్ లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూఖ్య మంజు నాయక్ శుక్రవారం వారికి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో మంజు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని హుజూర్ నగర్ నియోజక వర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన చేస్తున్న అభివఅద్ధినీ ఆకాంక్షిస్తూ ప్రజ లు గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలోని 2 గ్రామ పంచాయతీలు మినహా అన్ని గెలుచుకోవడం జరిగిందని గెలిచిన సర్పంచులు నేటి నుండి పార్టీలకతీతంగా పనిచేసి రానున్న ఎన్నికల్లో చత్త చాటాలని మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాల అభివఅద్ధిని మరింత మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు . అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచులు అందరూ మండల పార్టీ అధ్యక్షులు భుక్య మంజు నాయక్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచులు రఘునాథపాలెం చెన్నాయపాలెం ,కింది తండా, యాత వాకిళ్ళ బిల్యా నాయక్ తండ, జాఘ్లా తండ, వర్ధాపురం మొదలైన సర్పంచ్ లు పాల్గన్నారు.

# భారాస కార్యకర్తలు అధైర్య పడవద్దు అండగా ఉంటా...

బోధన్, డిసెంబర్19 (విజన్ ఆంధ్ర) : నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు అధైర్య పడవద్దని అండగా నేనున్నానని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ భరోసానిచ్చారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని తన స్వగృహంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో బారాస కార్యకర్తలు సర్పంచులుగా పోటీ చేసి గెలుపొందిన వారికి వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారికి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే జిల్లా, మండల పరిషత్ ల ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించి జిల్లా పరిషత్ పై జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన

**ఇసుక అక్రమ రవాణా కు బోధన్ అడ్డా..**

**మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్..**

వారికి సైతం రాబోయే ఎన్నికలలో అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా కు బోధన్ అడ్డాగా మారిందన్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఆయేషా ఫాతిమా, భారాస నాయకులు గంగారెడ్డి వెంకటేశ్వర్రావు దేశాయ్, నర్సింగ్ రావు, పెరిక రామకృష్ణ, శ్రీనివాస్, సత్యవతి, సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గన్నారు.



# విద్యార్థులకు ఉచిత స్వెటర్స్ పంపిణీ



జహీరాబాద్ డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర): శుక్రవారం జహీరాబాద్ మండల్ పరిధిలోని బర్దిపాడ్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సి.ఐ.ఈ ఇండియా ఆటోమోటివ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్వెటర్స్ (వింటర్ వేర్) పంపిణీ చేశారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌతమ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సి.ఐ.ఈ ఇండియా ముఖ్య ప్రతినిధి శ్రీ సర్దార్ జీ గారు, ప్రతినిధులు సదానంద కులకర్ణి, ప్రియాంక, భవాని, ప్రదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాంట్ హెడ్ సర్దార్ జీ మాట్లాడుతూ… ఈ సంవత్సరం తీవ్రమైన చలికి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ప్రధానోపాధ్యాయులు తమ దష్టికి తీసుకువచ్చిన వెంటనే, పాఠశాలలోని 84 మంది విద్యార్థులకు స్వెటర్స్ అందించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ చిన్న సహాయం చేయడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అనిల్ కుమార్, అమ్రేష్, దిలీప్ కుమార్, రాములు, నర్సింలు, ఉపాధ్యాయులు బాలమణి, సుజిత్, స్వప్న, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం




కారేపల్లి,డిసెంబర్ 19 (విజన్ఆంధ్ర) : మైనారిటీ బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా మైనార్టీ గురుకుల సంక్షేమ అధికారి ఎండి.ముజాహిద్ అన్నారు.మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలో మూడు రోజుల పాటు జరుగనున్న జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ను శుక్రవారం ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మూడు రోజులపాటు జరగనున్న ఈ క్రీడా పోటీలలో ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన 13 పాఠశాలల నుంచి 975 మంది విద్యార్థినులు పాల్గంటున్నట్లు పేర్కొన్నారు. అండర్-14,అండర్-17 విభాగాల్లో పోటీలు ఉంటాయని వాలీబాల్,ఖోఖో,టెన్నికాయిట్,బాల్ బ్యాడ్మింటన్,అథ్లెటిక్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నియోజకవర్గానికి ఒకటి చొప్పున గురుకుల పాఠశాలలను స్థాపించి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు.ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.1.35 లక్షలు చొప్పున ఖర్చు చేస్తున్నదన్నారు.దాంతో తెలంగాణ రాష్ట్రం ఎడ్యుకేషన్ హబ్ మారిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల సంక్షేమ జిల్లా ఇన్చార్జి అధికారి శ్రీనివాస్,రీజనల్ లెవెల్ కోఆర్డినేటర్ 4 (ఆర్ ఎల్ సి) అరుణ కుమారి,డీపీసీ అఫ్రోజ్,ఉమ్మడి ఖమ్మం జిల్లాల మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్ డి.సావిత్రి,వనువులేటి శైలజ,సంగీత,గీత,అఖిల,సీత,బిపాషా, పరిహిన,జ్యోతి పాల్గన్నారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి సంధ్య కిరణ్ మై

గద్వాల డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్. జె. సంధ్య కిరణ్ మై గర్భస్థ పిండ నిర్ధారణ నిరోధక చట్టం -1994 అమలుపై జిల్లా సలహా కమిటీ మెంబర్స్ తో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని తెలిపారు. జిల్లాల్లో 22 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, వీటిని రెగ్యులర్గా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు, స్కానింగ్ సెంటర్ నిర్వహించే క్వాలిఫైడ్ డాక్టర్స్ 5వ తారీఖు లోపు ఫామ్ -ఎఫ్ ని ( గర్భిణీ స్త్రీ ల కు చేసిన స్కానింగ్ ఫారములు )పి సి పి ఎన్ డి టి. పోర్టల్ లో ఆన్లైన్ చేసి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రతినెల 5 వ తేదీలోపు ఇవ్వాలని ఆదేశించారు.స్కానింగ్ సెంటర్ నిర్వహించే నిర్వాహకులు ఎవరైనా, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడే లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, పుట్టబోయేది ఆడబిడ్డ లేదా మగ బిడ్డ అని తెలిపినచో, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, ప్రోత్సహించిన వారికి, చేయించుకున్న వారికి,పి సి పి ఎన్ డి టి. చట్ట ప్రకారము మూడు సంవత్సరముల జైలు శిక్ష, 50,000/- జరిమానా విధిస్తారని తెలిపారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సలహా కమిటీ మీటింగ్ నిర్వహిస్తామని,. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టం గురించి, కమిటీ మెంబర్స్ అందరూ ఫీల్డ్ లెవల్లో లో ప్రజలకు అవగాహన కలిగించాలని, అదేవిధంగా, కిశోర బాలికలకు సమతుల ఆహారము గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, రక్తహీనత గురించి, చేతుల పరిశుభ్రత గురించి అవగాహన కలిగించాలని కమిటీ మెంబర్స్ కి తెలిపారు.

ఈ సమీక్ష సమావేశానికి, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ నుండి డాక్టర్. దమయంతి ( ప్రొఫెసర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గైనకాలజీ ), డాక్టర్ శిరీష ( ప్రొఫెసర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ పీడియాట్రిక్స్ ), డాక్టర్. ప్రసూన రాణి( మాత శిశు సంరక్షణ అధికారి), కే. మధుసూదన్ రెడ్డి (ఐ/సి డిప్యూటీ. డెమో ), బి. నర్సింలు , ( డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్), జి. నాగరాజు, జి. నరసయ్య (సి ఇ ఏ - సెక్షన్), సఖి సెంటర్ నిర్వాహకులు జి. అరుణ (సి ఏ ),ఎం. స్వాతి, ఎన్జీవో నిర్వాహకులు పరశురాముడు, తదితరులు పాల్గన్నారు.

# జిల్లా స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక

స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక ఆదివారం స్టేషన్ ఘన్ పూర్ మునిసిపాలిటీ పరిధిలోని శ్రీవాణి గురుకులంలో జరగనున్నట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇనుగాల యుగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, పిడి సాంబన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24,25,26 వరంగల్ జిల్లా అన్నారం లో జరిగే 44వ సీనియర్ షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వివరాల కోసం 8328211430, 9010255898, 8179650006, 9000623012 సెల్ నంబర్లు సంప్రదించాలని కోరారు.

# వేములగట్, లింగరాజ్‌పేట్‌గ్రామ భవన నిర్మాణ కార్మిక నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షునిగా జంగిటి మల్లేశం



గజ్వేల్, 19 డిసెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో శుక్రవారం వేములఘాట్, లింగరాజ్ పేట్ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సభ్యుల సమక్షంలో గ్రామ భవన నిర్మాణ కార్మిక నూతన కార్యవర్గం ఎన్నిక. అధ్యక్షునిగా జంగిటి మల్లేశం, ఉపాధ్యక్షులుగా ప్యాట బాబు,కోశాధికారి ఉప్పరి యాదగిరి .,ప్రధాన కార్యదర్శి దాతరపల్లి నరసింహులు క్యాషియర్. సుతారి శ్రీనివాస్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జంగింటి మల్లేశం మరియు ఉపాధ్యక్షులు ప్యాట బాబు మాట్లాడుతూ నా తోటి కార్మిక సోదరులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పట్ల ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, భవన నిర్మాణ కార్మికుల సంఘ భవనం కోసం ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళ్లి, పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారుడు చింతల బాబు, ఎండి సురాజ్, సుతారి కనక సేన, ఉప్పరి బాలయ్య, పానుగంటి స్వామి, నిజామాబాద్ రామకృష్ణారెడ్డి,ఎకార్యవర్గ సభ్యులు కుమ్మరి స్వామి, నాగని నాగయ్య, డప్పు కిష్టయ్య, సుతారి రాజయ్య, లక్ష్మాపురం కనకయ్య, సుతారి సత్తయ్య, కర్రోళ్ల సత్తయ్య, యర్రగొల్ల యాదగిరి, వేముల కిష్టయ్య, సుతారి మల్లేశం, భవన నిర్మాణ కార్మికులు పాల్గన్నారు.

# ప్రజలకు సేవే లక్ష్యంగా అభివృద్ధి పనులు

### -పిచేర్యాగడి తాండ సర్పంచ్ రామావత్ భీమి బాయి, వినోద్ కుమార్

జహీరాబాద్ డిసెంబర్ 19 (విజన్ఆంధ్ర) : ప్రజలకు సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పిచేర్యాగడి తాండ సర్పంచ్ రామావత్ భీమి బాయి, వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం పిచేర్యాగడి తాండ (ఎ) పరిధిలోని 5వ వార్డులో పాడైన బోరును రీ-బోరింగ్ చేసి మరమ్మతులు నిర్వహించి ప్రజలకు త్రాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ… ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా బోరును పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకువచ్చామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు రామావత్ నర్సిములు, రామావత్ లస్కర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామావత్ మంగు, కాంగ్రెస్ నాయకులు నాగిశెట్టి, పరశురాం తదితరులు పాల్గని బోరును ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్లే తాండ ప్రజలు తమపై విశ్వాసం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించారని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సర్పంచ్ రామావత్ భీమి బాయి, వినోద్ కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఇసుక ట్రాక్టర్ ఢీ కొని వ్యక్తి మృతి

బోధన్, డిసెంబర్19 (విజన్ ఆంధ్ర) : ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బోధన్ మండలంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బోధన్ మండలం కల్దుర్కి గ్రామ శివారులోని మంజీరా నది నుండి బోధన్ వైపు ఇసుక తరలిస్తున్న క్రమంలో డ్రైవర్ సాహెబ్ రావు అతి వేగంగా, అజాగ్రత్తగా ఇసుక ట్రాక్టర్ ను నడుపుతూ కల్దుర్కి గ్రామానికి చెందిన రాములు(60)ను కల్దుర్కి రాంపూర్ గ్రామాల మధ్యలో వెనుక నుండి ఢీ కొట్టడం జరిగిందన్నారు. దీంతో రాములు కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మఱతి చెందాడన్నారు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# గురజువాడ సర్పంచ్‌కు ఘన సన్మానం

## -ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వైనరోత్తం



జహీరాబాద్ డిసెంబర్ 19 (విజన్ఆంధ్ర) : కోహిర్ మండలం గురజువాడ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన ప్రియాంక రాజేందర్‌ను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై. నరోత్తం ఘనంగా సన్మానించారు. శుక్రవారం ప్రియాంక రాజేందర్ మర్యాదపూర్వకంగా వై.నరోత్తంను కలవగా, ఆయన పూలమాల, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామాభివఅద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వై. నరోత్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్కత్ అలీ, ఏసురత్నం, రాణెమ్మ, తదితరులు పాల్గన్నారు.

# గెలుపుకు సహకరించిన వారిని సన్మానించిన ఉపసర్పంచ్



బాన్సువాడ డిసెంబర్ 19 (విజన్ ఆంధ్రా). స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా గెలుపుకు సహకరించిన నాయకులను శుక్రవారం శాలువాలతో సన్మానించిన ఉపసర్పంచ్. బాన్సువాడ మండలం తడ్కోల్ గ్రామం లోని రాజా రామ్ దుబ్బ లో నూతనం గా ఎన్నికయిన టాడ్కోల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ సాజిద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ ఎజాజ్, మొహమ్మద్ రఫీక్, యువ నాయకుడు మొహమ్మద్ గౌస్, షేక్ మెయిన్ కి రాజా రామ్ దుబ్బ వార్డు ప్రజల సమక్షం లో కాంగ్రెస్ పార్టీ కోసం తన విజయం సహకరించారని పూల దండలు షాల్వా తో సన్మానించి, దుబ్బాక ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దుబ్బ కాలనీ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గన్నారు.

# మద్దూరు ఎల్లప్ప ఇందిర సర్పంచ్ ని సన్మానించిన మాజీ జడ్పీటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు

అలంపూర్ డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మానోపాడు మండలం, మద్దూరు గ్రామ సర్పంచ్ ఎల్లప్ప ఇందిర ని మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి శ్రీనివాసులు సర్పంచ్ ని గ్రామ అభివఅద్ధికి



తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ రెడ్డి, మద్దూరు గ్రామస్తులు పాల్గన్నారు.

# సైబరాబాద్ కమిషనరేట్ డ్యూటీ మీట్‌లో జీడిమెట్ల ఎస్సై ప్రేమ్ సాగర్ ప్రతిభ - సాధించిన 5 మెడల్స్

## డీజీపీ చేతుల మీదుగా మెడల్స్ అందుకున్న ఎస్సై ప్రేమ్ సాగర్‌కు సీపీ, డీసీపీ, ఏసీపీ అభినందనలు



జీడిమెట్ల, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)బీ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన డ్యూటీ మీట్‌లో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై ప్రేమ్ సాగర్ అసాధారణ ప్రతిభను చాటుకున్నారు. ఈ డ్యూటీ మీట్‌లో మొత్తం ఐదు మెడల్స్ సాధించి జీడిమెట్ల పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చారు. ప్రేమ్ సాగర్ సాధించిన మెడల్స్ వివరాలు ఇలా ఉన్నాయి:/గోల్డ్ మెడల్స్ (2): లా, ఫోరెన్సిక్ సైన్స్, సిల్వర్ మెడల్స్ (2): ఫోటోగ్రఫీ, మెడికో లీగల్, బ్రాంజ్ మెడల్ (1): హ్యాండ్లింగ్, లిఫ్టింగ్, ప్యాకింగ్. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ స్వయంగా ఎస్సై ప్రేమ్ సాగర్‌కు మెడల్స్ అందజేశారు. ఆయన ప్రతిభను గుర్తించిన సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ), బాలానగర్ డీసీపీ, బాలానగర్ ఏసీపీలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గతంలో కూడా ప్రేమ్ సాగర్ జాతీయ స్థాయిలో నిర్వహించిన డ్యూటీ మీట్‌లో ఎంపికై తన సత్తా చాటిన విషయం గమనార్హం. భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించి, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పేరును జాతీయ స్థాయిలో మరింత ఉన్నతంగా నిలబెట్టాలని గద్దం మల్లేష్ ఇన్స్పెక్టర్ ఎస్సై ప్రేమ్ సాగర్‌ను అభినందిస్తూ ఆకాంక్షించారు. ప్రేమ్ సాగర్ సాధించిన ఈ ఘనత పోలీస్ శాఖలోని యువ అధికారులకు ఆదర్శంగా నిలుస్తోందని అధికారులు పేర్కొన్నారు.

# మండలంలోనే వెల్టూరు గ్రామం అత్యధిక మెజార్టీ.. సుజాతప్రతాప్ రెడ్డి ఘన విజయం..

చిన్నంబావి డిసెంబర్ 19: (విజన్ఆంధ్ర) : వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని వెల్లటూర్ గ్రామ పంచాయతీ మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి బెక్కెం సుజాత ప్రతాప్‌రెడ్డి 919 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.తనపై నమ్మకం ఉంచి సర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు బెక్కెం సుజాతమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను కీ"శే మాజీ ఎమ్మెల్యే బెక్కెం నరసింహా రెడ్డి తమ్ముడు కృష్ణారెడ్డి కోడలు అని వారి విధంగా అభివృద్ధి కోసం వెల్లటూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.శుక్రవారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తనపై విశ్వాసం ఉంచిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తానని పేర్కొన్నారు.తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్,సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని,ఏ సమస్య వచ్చినా పార్టీలకతీతంగా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.తన విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ



పెద్దలు,యువత,మహిళలు సహ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.వెల్లటూర్ ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండాగ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా శక్తివంచన లేకుండా కృషి చేసి, ప్రజల రుణం తీర్చుకుంటానని సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ తెలిపారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## - బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి పిలుపు

### డిసెంబర్ 21న నిర్వహణ ౹ రాజీయే రాజమార్గమని పేర్కొన్న ఏసీపీౕ త్వరితగతిన కేసుల పరిష్కారానికి ఉత్తమ వేదిక

జీడిమెట్ల, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)బీ బాలానగర్ డివిజన్ పరిధిలో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పింగిలి నరేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏసీపీ కార్యాలయం, బాలానగర్ నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాజీయే రాజమార్గమని పేర్కొన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో, తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా కాకుండా, న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం, కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకునే అవకాశం ఉందని వివరించారు. కక్షలు పెంచుకుని దీర్ఘకాలిక న్యాయప్రక్రియలకు లోనుకాకుండా, సౌహార్ద వాతావరణంలో వివాదాలకు ముగింపు పలికే వేదికగా జాతీయ మెగా లోక్ అదాలత్ నిలుస్తుందని ఏసీపీ స్పష్టం చేశారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన మరోసారి పిలుపునిచ్చారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం...

బోధన్, డిసెంబర్19 (విజన్ ఆంధ్ర) : నేడు బోధన్ పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ నాయిని కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడవ శనివారం సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ లో భాగంగా 33/11 కె.వి. బోధన్ సబ్ స్టేషన్ పరిధి, బోధన్ పట్టణంలోని అన్ని కాలనీలలో మధ్యాహ్నం 3 నుండి 05 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## సత్తు శ్రీను కు పాన్ఇండియా పదవి



ఉప్పల్, డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర): మానవ హక్కుల పరిరక్షణకు పనిచేస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. తెలంగాణకు చెందిన సత్తు శ్రీనుకు సంస్థ పాన్-ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు సంస్థ చైర్మన్ మాధవ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం సత్తు శ్రీను మాట్లాడుతూ"నాపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన ఛైర్మన్ మాధవ్ గారికి, నా నియామకంలో పాత్ర ఉన్న జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండకి కృతజ్ఞతలు" తెలిపారు.

"బాధితులకు అండగా ఉంటూ న్యాయం జరిగేలా పోరాడతా. సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తా" అని చెప్పారు.

"మానవ హక్కుల పరిరక్షణకు హెడ్ కౌన్సిల్ కట్టుబడి ఉంటుంది" అని స్పష్టం చేశారు.

పదవి స్వీకరణ సందర్భంగా సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు సత్తు శ్రీనును సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## పని ఒత్తిడితో బ్యాంకు ఉద్యోగి ఉరివేసుకొని మృతి

### – స్టేషన్ హౌస్ ఆఫీసర్ తుల శ్రీధర్

బాన్సువాడ డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర). పని ఒత్తిడితో శుక్రవారం బ్యాంకు ఉద్యోగి ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. కస్తూరి సంగమేశ్వర్, తండ్రి పేరు: బిచ్చన్న, వయసు 36 సంవత్సరాలు, కులం: లింగాయత్, వత్తి అసిస్టెంట్ మేనేజర్, నివాసం గోవింద్పూర్ గ్రామం, జహీరాబాద్ మండలం, ప్రస్తుత నివాసం, బాన్సువాడ గత రెండున్నర సంవత్సరాల నుండి మహమ్మద్ నగర్ లోని యూనియన్ బ్యాంకు లో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. గత కొంతకాలంగా పని ఒత్తిడితో మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజు మాదిరి గానే 18 న డ్యూటీ కి వెళ్తున్నాను అని చెప్పి ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో మఅతుని ఆచూకీ గురించి వెతుకుతుండగా ఏది 19 న మొగులాన్పల్లి శివారులోని అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయి ఉ న్నాడు మఅతుడు పని ఒత్తిడితో జీవితం మీద విరక్తి చెంది తనకు తానుగా ఉరివేసుకొని చనిపోయినాడని మఅతుని భార్య వైశాలి ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినైనది.

## శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శాశ్వత అన్నదానం కు 51,000 వేల విరాళం

గద్వాల డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కె టి దొడ్డి మండలం పాగుంట వెంకటాపురం శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు శుక్రవారం కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా పురుతిప్పల గ్రామానికి చెందిన సుర్యకాంత్ రెడ్డి దేవాలయం లో జరిగె శాశ్వత అన్నదాన కార్యక్రమానికి 51,000 వేలు రూపాయలు విరాళం అలయ కార్యనిర్వహణాధికారికి అందజేశారు.వారికి ఎల్లప్పుడూ శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని దేవాలయ పెద్దలు అర్చకులు కార్యనిర్వహణాధికారి భక్తులు కోరడమైనది.



# నూతన సర్పంచ్ లను బెదిరించి కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారు

### నూతన బీఆర్ఎస్ సర్పంచులకు ఘనంగా సన్మానం

### గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని పిలుపు

### హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 19 : ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చగా గెలిచిన సర్పంచులను,ఉప సర్పంచ్ లను వార్డు సభ్యులను శుక్రవారం రోజున హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సర్పంచులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందించారు. అక్కన్నపేట మండలంలోని జనగామ గ్రామ సర్పంచిగా ఎన్నికైన బొద్దు ఈశ్వర్, మంచినీళ్ల బండ నరెడ్ల కుమార్ సర్పంచ్ గా ఎన్నికైన, మొత్కులపల్లి ఏల్పుగొండ కొమరవ్వ రవీందర్,చాపగాని తండా భూక్య తిరుపతి నాయక్, కేష్ నాయక్ తండ లావుడియా సులోచన దేవన్, కట్కూర్ గ్రామ సర్పంచిగా కొద ముంజ బాలరాజు సర్పంచ్ గా ఎల్లకుర్తి మండలం చింతల పల్లి గ్రామ సర్పంచ్ గా బొంకూరు రజిత, హుస్నాబాద్ మండలంలోని జిల్లెల గడ్డ సర్పంచి లావుడ్యా స్వరూపలకు కుఉప సర్పంచ్ లకు మరియు వార్డ్ సభ్యులకు సతీష్ కుమార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా గెలిచిన సర్పంచులు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను రాబట్టుకోవడంతో పాటు గ్రామస్తుల సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు అభ్యర్థులను బెదిరింపులకు గురిచేసి కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడొద్దని, బీఆర్ఎస్ పార్టీ తో పాటు పార్టీ అధిష్ఠానం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శేరిగూడ ఎన్నికల అవకతవకలపై హైకోర్టులో పిటిషన్

### - జనవరి 6కు విచారణ




శంకర్‌పల్లి, డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర): శంకర్‌పల్లి మండల పరిధిలోని శేరిగూడ గ్రామంలో జరిగిన రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న అవకతవకలపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు దాఖలైన డబ్ల్యూపీ నెం. 39201 / 2025 పిటిషన్‌ను హైకోర్టు విచారించి, తదుపరి విచారణను 2026 జనవరి 6వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది, పిటిషనర్ సమర్పించిన ప్రతినిధిత్వంపై ఇప్పటికే విచారణ ప్రారంభించామని కోర్టుకు తెలిపారు. ఇందుకు సంబంధించి సంబంధిత అధికారులకు వ్రాతపూర్వక ఆదేశాలు కూడా జారీ చేసినట్లు వివరించారు. అయితే, ఈ విచారణకు సంబంధించిన పూర్తి నివేదిక ఇంకా అందాల్సి ఉందని కోర్టుకు తెలియజేశారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న గౌరవనీయ న్యాయమూర్తి టీఎండీ జస్టిస్, కేసును జనవరి 6వ తేదీన అడ్జర్న్ మోషన్ లిస్ట్‌లో లిస్ట్ చేయాలని ఆదేశించారు. విచారణ నివేదిక అందిన అనంతరం తదుపరి ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది.

# రైతన్నకు తప్పని యూరియా తిప్పలు

చిగురుమామిడి,డిసెంబర్19 (విజన్ ఆంధ్ర):చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు శుక్రవారం ఉదయం యూరియా కోసం రైతులు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. అటు ఖరీఫ్ లోనూ ఇటు రబీ సీజన్లోనూ యూరియా కోసం వెతలు తప్పడం లేదంటూ పలువురు రైతులు వాపోతున్నారు.రబీ సీజన్ ప్రారంభమై పొలాలు పచ్చగా కళకళలాడుతున్న వేళ రైతన్నను యూరియా సమస్య వెంటాడుతోంది.ప్రతి ఏటా ఖరీఫ్‌కే పరిమితమయ్యే యూరియా కొరత ఈసారి రబీ సీజన్‌లోనూ తీవ్రంగా కనిపిస్తోంది. సరైన సమయంలో ఎరువులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పంటల పెరుగుదల కీలక దశలో ఉండగా యూరియా లభ్యత లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. సహకార సంఘాలు, మార్కెటింగ్ యార్డులు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల స్టాక్ అయిపోయిందని చెప్పగా, మరికొన్ని చోట్ల పరిమితంగా మాత్రమే సరఫరా చేస్తున్నారు.యూరియా కొరతను అవకాశంగా మలుచుకుంటున్న కొందరు అక్రమ వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కాకుండా బ్లాక్‌లో విక్రయాలు జరగడం రైతన్నపై అదనపు భారం మోపుతోంది. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇక వ్యవసాయ అధికారులు మాత్రం జిల్లాలకు అవసరమైన యూరియా నిల్వలు ఉన్నాయని, దశలవారీగా సరఫరా జరుగుతోందని చెబుతున్నారు.అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని రైతులు అంటున్నారు. డిమాండ్‌కు తగినట్లుగా సరఫరా లేకపోవడమే అసలు సమస్యగా పేర్కొంటున్నారు.

పంట పెట్టుబడులు పెరిగి, ప్రకృతి అనిశ్చితులతో ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతన్నకు యూరియా కొరత మరింత కష్టాలను తెచ్చిపెడుతోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి సరిపడా యూరియా అందుబాటులోకి తేవాలని, అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.రబీ సీజన్‌లోనూ యూరియా తిప్పలు తప్పకపోవడం వ్యవసాయ రంగంలో ఉన్న వ్యవస్థాపక లోపాలకు అద్దం పడుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సమన్వయంతో చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఫిట్నెస్ లేని మూడు వాహనాలు సీజ్

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్

వేములవాడ ఆర్‌సి డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) వేములవాడ%–%సిరిసిల్ల ప్రధాన రహదారిలోని ఆర్టీసీ డిపో సమీపంలో శుక్రవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా రోడ్డుపై తిరుగుతున్న మూడు వాహనాలను అధికారులు సీజ్ చేశారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహనదారులు తప్పనిసరిగా వాహనాల పత్రాలు, ఫిట్నెస్ సర్టిఫికెట్, బీమా తదితర నిబంధనలు పాటించాలని ఇన్స్పెక్టర్ వంశీధర్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని, ప్రజలు చట్టాన్ని గౌరవించి సహకరించాలని అధికారులు కోరారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ తో పాటు సిబ్బంది పిసి ప్రశాంత్, హోంగార్డు ఎల్లేష్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపులు తొలగించేవరకు నా పోరాటం ఆగదు : ఎన్నారం యాదయ్య

### - చేవెళ్ళకు చేరుకున్న బెల్ట్ షాపుల వ్యతిరేక సైకిల్ యాత్ర

చేవెళ్ళ,డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర): గ్రామాల్లో యువతను, పేద కుటుంబాలను నాశనం చేస్తున్న బెల్ట్ షాపులు పూర్తిగా తొలగించేవరకు నా పోరాటం కొనసాగుతుందని నాగసాన్‌పల్లి పంచాయతీ 1వ వార్డు సభ్యుడు ఎన్నారం యాదయ్య స్పష్టం చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల తొలగింపు డిమాండ్‌తో వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండలం నాగసాన్‌పల్లి నుంచి అసెంబ్లీ వరకు చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం చేవెళ్ళకు చేరుకుంది. బుధవారం తన స్వగ్రామం నుంచి యాత్రను ప్రారంభించిన ఆయన చేవెళ్ళ పట్టణంలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, పండుగల సాయన్న, దొడ్డి కొమురయ్య, ఆచార్య జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అబ్దుల్ ఘని, నర్సింలు యాదయ్య సైకిల్ యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడిన ఎన్నారం యాదయ్య, గ్రామాల్లో అనధికార మద్యం అమ్మకాల వల్ల సామాజిక



సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల మద్దతుతో అసెంబ్లీ వరకు తన సైకిల్ యాత్రను కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

### - సర్పంచ్ బుచ్చిరెడ్డి
### - నిజాయితీగా ప్రజల సేవ చేస్తా
### -ఆదర్శవంతమైన పాలనను ప్రజలకు అందిస్తా



యాదాద్రి డిసెంబర్ 19 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా రేసు బుచ్చిరెడ్డిని 721 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించిన సందర్భంగా గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గ్రామ సమస్యలను నీతి నిజాయితీగా గ్రామసభ ఏర్పాటు ద్వారా పరిష్కరిస్తానని అన్నారు గ్రామంలోని సిసి రోడ్లు. డ్రైనేజీలు. అందరికీ రక్షితమైన తాగునీరు. అందిస్తానని వీధిలైట్లు. ఏర్పాటుకు చొరవ తీసుకుంటానని యువత కోసం క్రీడా లైబ్రరీ. సదుపాయం ఏర్పాటు చేస్తానన్నారు. నీతి నిజాయితీగా పనిచేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేస్తానని అన్నారు ప్రజలు నన్ను ఆదరించి గెలిపించినందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామములో రేషన్ కార్డుల సమస్య. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలాగా చూస్తాను అన్నారు

# ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

### ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని గోడపత్రికను ఆవిష్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ ఆధికార ప్రతినిధి షేక్ శావలి ఆచారి

అలంపూర్ డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ పట్టణంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ రామచంద్ర మిషన్ వారి ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ భారతదేశం ధ్యానము కు, యోగకు పుట్టినిల్లు అన్నారు. మన పూర్వీకుల నుండి అనాదిగా ధ్యానం, యోగ జీవితంలో భాగమైనాయన్నారు. ఈ నెల 21న ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ రోజు



గోడపత్రికలో ఉన్న స్కానర్ ను స్కాన్ చేసి పేరును ఉచితంగా నమోదు చేసుకొని దాజీ తో ఆన్లైన్లో ధ్యానం చేయగలరని తెలిపారు. ధ్యానం చేయడం వల్ల ఎన్నో మానసిక రుగ్మతలు తొలగిపోతాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు వారి జీవితంలో ధ్యానం, యోగను భాగం చేసుకోవాలన్నారు.

# భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు ఘన స్వాగతం

అచ్చంపేట డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర): భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు శుక్రవారం ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్న భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు,ఓటమిలు సహజం

### ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల కోసం పనిచేయండి..

### -సిపిఐ శ్రేణులకు చాడ వెంకటరెడ్డి పిలుపు.

చిగురుమామిడి,డిసెంబర్19 (విజన్ ఆంధ్ర):ఎన్నికల్లో గెలుపు ఓటమిలు సహజమని ఓడిపోయినంత మాత్రాన కృంగిపోకుండా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని సిపిఐ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే,సిపిఐ సీనియర్ నాయకులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ చిగురుమామిడి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం ముల్కనూర్ ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్ అధ్యక్షతన మండల కేంద్రంలోని ముసుక్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో జరిగింది.సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇటీవల 3 విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు పార్టీకి కొంత నిరాశ కలిగించాయని, చిగురుమామిడి మండలంలో సర్పంచ్ అభ్యర్థులుగా,వార్డు సభ్యులుగా పోటీ చేసి ఓడిపోయినంత మాత్రాన ఏమాత్రం నిరాశ చెందవద్దని, కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు అధికారమే పరమావధి కాదని, గెలిస్తే గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేసేవారన్నారు.ఓటమి గెలుపుకు



నాందిగా భావించి ప్రజల మధ్య ఉండి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత పట్టుదలతో పని చేస్తే ప్రజలు ఎప్పటికైనా ఆదరిస్తారన్నారు.

మండలంలో పార్టీ మద్దతు తో గెలిచిన ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు ప్రజల కొరకు వారి సమస్యల పరిష్కారం కోసం, గ్రామ అభివృద్ధి కోసం ముందుండి పని చేయాలని సూచించారు.గెలిచిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులను వెంకటరెడ్డి శాలువాలతో సన్మానించారు.రానున్న ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసే గెలిపించుకోవడానికి కంకణబద్ధులు కావలసిన అవసరముందని అన్నారు.సిపిఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా జిల్లాలో పార్టీని బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు వెంకటరెడ్డి సూచించారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా నిలిచిన చిగురుమామిడి మండలంలో ఏ ఒక్క సర్పంచ్ స్థానం కూడా దక్కించుకోకపోవడం కొంత బాధాకరమైనప్పటికీ పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టపరచుకొని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించడం మూలంగా పార్టీ వాయిస్ ప్రజల వద్దకు వెళుతుందని,ఓటమి చెందామని నిరాశ పడకుండా రానున్న ఎన్నికల్లో విజయం కోసం యావత్ పార్టీ కార్యకర్తలంతా ఒక్కతాటిపై ఉండి పని చేయాలని శ్రీనివాస్ సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,నియోజకవర్గ కన్వీనర్ జాగీరు సత్యనారాయణ,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి, బోయిని పటేల్,బూడిద సదాశివ, తేరాల సత్యనారాయణ,ముల్కనూర్ ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు అందె సంపత్,తిరుపతి, బింగి విజయ–స్వామి, బరిగెల చొక్కయ్య,దున్నపోతుల సౌందర్య,కంఠం అనిల్ తో పాటు వివిధ గ్రామాల సిపిఐ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే ఆరోగ్యానికి మార్గం..



## - ఏబీవీపీ రాష్ట్ర నాయకులు కురువ మహిపాల్

## - చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్

చేవెళ్ళ,డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర): పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) చేవెళ్ళ నగర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను శుభ్రం చేశారు. ఆసుపత్రి ఆవరణతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రపరిచి పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించారు. రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు పడకుండా నడిచే దారులను క్లియర్ చేసి, డ్రైనేజీ ప్రాంతాల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ... మన ఆరోగ్యం కాపాడుకోవాలంటే ఇంటితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు కూడా శుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శుభ్రమైన ఇల్లు, పరిశుభ్రమైన పరిసరాలు ఇదే స్వచ్ఛమైన మన భారతదేశం అనే ఆలోచన ప్రతి విద్యార్థి, యువకుడిలో నాటుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను అలవాటుగా మార్చుకున్నప్పుడే భారతదేశం ప్రపంచంలోనే పరిశుభ్రమైన దేశంగా నిలుస్తుందని, ఇది మన అందరి సామూహిక బాధ్యత అని గుర్తు చేశారు. ఆసుపత్రుల పరిశుభ్రతతోనే రోగుల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఈ సందర్భంగా మహిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, అనిల్, ప్రశాంత్, వివేకానంద, రంజిత్, అఖిల్, భరత్, అక్షిత, అక్షయ, అనుశ్రీ, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంకర్పల్లికి కొత్త రైళ్లు రాక:

## మాజీ ఎమ్మెల్యే రత్నం



శంకర్ పల్లి, డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర):శంకర్పల్లి రైల్వే స్టేషన్ కు మూడు కొత్త రైళ్లు మంజూరయ్యాయని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణికుల దృష్ట్యా ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో కేంద్ర రైల్వే మంత్రిని కోరగా వెంటనే స్పందించి ( హైదరాబాద్-విజయపుర), (రాయచూర్ - పర్భని), (పర్భని-రాయచూర్) మూడు రైళ్లను ఆపే విధంగా చర్యలు తీసుకున్నారు. రైతుల సౌకర్యం కొరకు రైలు క్రాసింగ్ దాటడానికి ఇబ్బందులు పడుతున్నందుకుగాను కొండకల్ లో రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఫతేపూర్ లో 20 ఫీట్ల వెడల్పుతో అండర్ బ్రిడ్జి, గొల్లగూడ లో ఓవర్ బ్రిడ్జి, ముబారక్ పూర్ లో అండర్ బ్రిడ్జిలు మంజూరు అయ్యాయని నాయకులు, ప్రయాణికులు, మండల, మున్సిపల్ ప్రజలు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో శంకర్ పల్లి బీజేపీ నాయకులు వాసుదేవ్ కన్నా, ప్రభాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, అగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు రంగం, పండిత్ రావు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ పార్కులో అక్రమ నిర్మాణాల తొలగింపునకు

# హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు



## సర్వే నంబర్లు 178, 179లోని పార్కును పరిరక్షించాలని డిమాండ్ చేసిన ఆకుల సతీష్ టీమ్

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)బీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రగతి నగర్ ప్రాంతంలో, ప్రగతి స్కూల్‌కు ఆనుకొని ఉన్న ప్రభుత్వ పార్కులో అక్రమంగా నిర్మించిన మూడు గదులను వెంటనే తొలగించి, పార్కుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆకుల సతీష్ టీమ్ హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. ప్రగతి నగర్‌లోని సర్వే నంబర్లు 178, 179 పరిధిలో ఉన్న ఈ పార్కు ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అక్రమ నిర్మాణాల కారణంగా పార్కు విస్తీర్ణం తగ్గుతూ, ప్రజల వినియోగానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు విశ్రాంతి తీసుకునే పచ్చని ప్రదేశంగా ఉన్న ఈ పార్కును కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆకుల సతీష్ టీమ్ స్పష్టం చేసింది. అక్రమ నిర్మాణాలను తొలగించి, పార్కు చుట్టూ పక్కా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, వాకింగ్ ట్రాక్, లైటింగ్, బెంచీలు, మొక్కల పెంపకం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి అక్రమ ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులను కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా అధికారులు త్వరలోనే పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆకుల సతీష్ టీమ్ తెలిపింది. ప్రజల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములను రక్షించడంలో తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

## వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ ఉ ప సర్పంచ్ షేక్ షరీఫ్ఉద్దీన్( సన్నీ)కు

# ఘన సన్మానం



వెంకటాపురం (నూగూరు) డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) ములుగు జిల్లా,వెంకటాపురం మండలంలో గత బుధవారం జరిగినటువంటి సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 3వ వార్డు నుండి షరీఫ్ఉద్దీన్ (సన్నీ )ఘన విజయం సాధించారు. మెజారిటీ వార్డు సభ్యుల ఆమోదం తో ఉప సర్పంచ్ గా ఎన్నికైనారు. శుక్రవారం మండల కేంద్రంలో ముస్లిం పెద్దలు

ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ మాట్లాడుతూ వెంకటాపురం సమాజానికి మంచి పేరు తేవాలని, గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధికి బాటలు వేయాలని, గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ముందుండి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహమ్మద్ ఉలీహైదర్, షేక్ అమీర్ ,సయ్యద్ బాబు, షేక్ అఫీజుద్దీన్ ,సయ్యద్ భాషా, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి:



విజన్ ఆంధ్ర ములుగు డిసెంబర్ 19:- క్రిస్మస్ అంటే కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మానవత్వానికి ఇచ్చిన గొప్ప సందేశమని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి అన్నారు. పేదల పట్ల దయ, బాధలో ఉన్నవారికి చేయూత, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడమే క్రిస్మస్ యొక్క అసలైన అర్థమని ఆయన పేర్కొన్నారు.

అన్ని మతాలను, అన్ని ప్రాణులను ప్రేమించడమే యేసుక్రీస్తు ఇచ్చిన నిజమైన సందేశమని తెలిపారు. యేసుక్రీస్తు తన జీవితం ద్వారా "ప్రేమే నిజమైన శక్తి" అని ప్రపంచానికి చూపించారని, మన మధ్య ద్వేషం కాదు %-% ప్రేమ ఉండాలని, విభేదాలు కాదు %-% ఐక్యత ఉండాలని, స్వార్థం కాదు %-% సేవాభావం ఉండాలన్నదే ఆయన బోధ అని బింగి స్వామి స్పష్టం చేశారు.

ఈ క్రిస్మస్ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఒక మంచి సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో, సమాజాల్లో, కుటుంబాల్లో శాంతి%-%సౌభ్రాతృత్వాలు పెంపొందించాలని, పేదలకు సహాయం చేయాలని, బాధలో ఉన్నవారిని ఓదార్చాలని, మంచి మాటతో, మంచి పనితో ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు.

ఈ పండుగ అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శాంతిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా దీక్షలు మరాఠీ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ చారి, కోశాధికారి తూర్పింటి శీను, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గుడాల శేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బల్లూరి స్నేహ దుర్గయ్య సన్మానం

## -గ్రామంలో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి.
## -ఐటీ, ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్జి రామకృష్ణ

కోదాడ, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర):గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన బల్లూరు స్నేహ దుర్గయ్య లు అభినందనీయములు అని ఐటి ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్జి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఈ మధ్యకాలంలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికలలో గణపవరం గ్రామం నుండి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బల్లూరి స్నేహ దుర్గయ్యను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడుతూ గ్రామంలో విద్యావంతులను మేధావులను పెద్దల సహకారంతో సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చడంలో ముందుండాలని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లి జిల్లాలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో
చిన్న రెడ్డి, పొశం కృష్ణయ్య, శాంకురి గురవయ్య, వరహాల్ రెడ్డి, కసాని శ్రీను, దనమూర్తి, పొశం శ్రీను, మూసిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ కి ఘన సన్మానం



అనంతగిరి, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో జరిగిన గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన నందిగామ శ్రీనివాసులు ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లు సుబ్బారావు ఘనంగా సన్మానించారు
ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజీనామా చేసి రాజకీయాలలోకి వచ్చి గ్రామానికి మరింత ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో సర్పంచ్ పదవికి పోటీ చేసిన శ్రీనివాసులు గారిని శాలువాతో ఘనంగాసత్కరించారు.ఎన్నికలలో ప్రకటించిన హామీల అమలుకు విశేషంగా కృషి చేసి గ్రామ ప్రజల మన్ననలు పొందాలనితెలిపారు యువకుడు విద్యావంతుడు ఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజీనామా చేసి ఎన్నికలలో నిలిచిన నందిగామ శ్రీనివాసులు ని గ్రామ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను
# కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి
## -రాజీయే రాజమార్గం
## -కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



కోదాడ, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర): డిసెంబర్ 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపొండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం %d% కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

# ఎస్సై జాన్ విల్సన్ ఈ ప్రాంత ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో 1991 డిసెంబర్ 19 న రామవరంలో నక్సల్స్ అమర్చిన మందు పాతర పేలుడులో అమరులైన పోలీసులకు ఏసిపి సదానందం, పట్టణ ప్రముఖులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాన్ విల్సన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. 1990 వసంవత్సరములో పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాము లాంటిదని, ఆ కాలంలో యూనిఫామ్ వేసుకొని బయటికి వెళ్తే తిరిగి వచ్చేదాకా నమ్మకం ఉండేది కాదని ఏసిపి సదానందం అన్నారు. నక్సలిజం విస్తరించిన ఆ సమయంలో 1991 డిసెంబర్ 19 న హుస్నాబాద్ ఎస్సై జాన్ విల్సన్, సిఐ యాదగిరి, సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా రామవరం గ్రామం వద్ద ఆర్టీసీ బస్సులో వెళు తూ బాంబ్ బ్లాస్ట్ లో అమరులయ్యారన్నారు. కానీ అప్పటినుండి ఇప్పటివరకు హుస్నాబాద్ ప్రాంత ప్రజల హృదయాలలో ఎస్సై జాన్ విల్సన్ పేరు చిరస్థాయిగా నిలిచిపోవడం గొప్ప విషయమని గుర్తు చేశారు. వారి ఆదర్శాలను స్పూర్తిగా తీసుకొని ఈరోజు పోలీసులు



ముందుకెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ ఎసఐ లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య నాయకులు చిత్తారి రవీందర్, గాదెపాక రవీందర్, బత్తుల రవీందర్, ఎల్లయ్య బత్తుల చంద్రమౌళి గడిపే కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

## మానవ శరీరంలో కంటిచూపు ప్రధానమైనది
## చిలువేరు మహేందర్ ఉపసర్పంచ్



తరిగొప్పుల డిసెంబర్19 (విజన్ ఆంధ్ర ) జనగామ జిల్లా తరిగొప్పుల మండల కేంద్రంలో దేవదానం కమలమ్మ జ్ఞాపకార్థంగా 11 వార్షికోత్సవ సందర్భంగా సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సికింద్రాబాద్ గ్రేస్ కమ్యూనిటీ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో డాక్టర్ దామెర సమాధానం, విక్టర్ జేమ్స్, డేవిడ్ సమక్షంలో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తరిగొప్పుల గ్రామ ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్ హాజరై రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్ మాట్లాడుతూ శరీరంలో అన్ని అవయవాలలో కంటి చూపు ప్రధానమైనది, ఉచిత కంటి చూపు వైద్య పరీక్షలు నిర్వహించడం చాలా గొప్ప కార్యక్రమం అని గ్రామ ప్రజలు అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పరీక్షలు నిర్వహించుకున్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్,వార్డు సభ్యులు రాజేష్, ప్రేమ్ కుమార్, టోనీ (విజయ్)లకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి ప్రభాకర్, లుక, ప్రవీణ్, దేవదానం, మాజీ సర్పంచ్ ప్రభుదాస్, పౌలు, లుక , ఉదయ్ కుమార్, కరుణాకర్, విజయ్, దాసు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పండుగ కనుకయ్య, సిద్ది రాములు, కిరణ్, పోషయ్య, నేతుల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన....

రుద్రంగి ,డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర): యూరియా బుకింగ్ యాప్ పై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించారు. యూరియా కోసం రైతులు ఇంట్లో కూర్చొని ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని యూరియా సంచులను బుకింగ్ చేసుకోవచ్చన్నారు. యూరియా బుకింగ్ లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వ్యవసాయ విస్తరణ అధికారులను గాని, డీలర్లను గాని సంప్రదించాలని సూచించారు. 5 ఎకరాల్లోపు రైతులు రెండు దఫాలుగా యూరియా కొనుగోలు చేయవచ్చని, ఐదు ఎకరాల పైన ఉన్న రైతులు మూడు దఫాలుగా యూరియా కొనులు చేయవచ్చని వివరించారు.యూరియా పక్కదారి పట్టకుండా ఉండేందుకు మొబైల్ యాప్ ద్వారా అమ్మకాలు సాగిస్తున్నామని వెల్లడించింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ జ్యోతి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కుంట గూడ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లను సన్మానించిన మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని సిరికొండ మండలం కుంట గూడ గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన మీరబాయి యాదవ్ రావు, ఉప సర్పంచ్ విక్రమ్ పరమేశ్వర్ లను మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు వారి నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారులి

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పక్కదోవ పాటిస్తున్న పంచాయతీ కార్యదర్శి

**-అర్హులైన అలబ్దిదరి అకౌంట్లో డబ్బులు అనర్హులైన లబ్దిదరికి ఇల్లు నిర్మాణం**

**- డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు పాలపడిన పంచాయతీ కార్యదర్శి**

**- ఈ సంఘటన రాంపూర్ గ్రామపంచాయతీలో జరిగింది**

గాదిగూడ, డిసెంబర్ 18(విజన్ ఆంధ్ర): అర్హులైన పేద మహిళలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాని ఉమ్మడి గాదిగూడ మండల ఉన్నత అధికారులు పక్కదొవ పాటిస్తున్నారు. మండల కేంద్రంలోని రాంపూర్ గ్రామపంచాయతీ లో మెస్రం రాంబాయి పేరు మీదుగా మంజూరైనా ఇల్లుని వేరే వారి పేరు మీదుగా ఇండ్ల నిర్మాణా పనులు చేపట్టారు. ఈ విషయం వేరే వారి పేరుమీదుగా నిర్మిస్తున్న ఇండ్లు బిస్మెంట్ పూర్తి వరకు వచ్చింది. మొదటి విడత డబ్బులు లేపి ఇవ్వాలని బ్యాంకు వెళ్తే డబ్బులు రాలేదని తెలిసింది. వీరు అసలైన లబ్దిదారులు కాకపోవడంతో ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదరి మెస్రం రాంబాయి అకౌంట్ లో బిస్మెంట్ డబ్బులు రూ, ఒక లక్ష పడ్డాయి. అర్హులైన లబ్దిదారి పేరు మీదుగా డబ్బులు పడ్డాయాని తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి మాణిక్ రావ్ ఇందుబాయికు డబ్బులు లేపి కాంట్రాక్ట ఇవ్వాలని బెదురింపులకు పాలపడ్డారు. అర్హులైన పేద కుటుంబానికి చెందిన రాంబాయి నాకు మంజూరైనా ఇళ్లుని వేరే వారికి ఎలా ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఎంపీడీఓ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లనే ఇలా జరిగిందని మండిపడ్డారు. నాకే ఇలా జరిగిందంటే ఇంకా ఎన్నో నిరుపేద కుటుంబాలకు జరుగుతాయాన్ని ఉన్నత అధికారులు నాకు న్యాయం చేస్తూ ఇలాంటి సంఘటనలు మా ప్రాంతంలో ఎక్కడ జారకుండా చూడలని కోరారు.





# మున్నూరు కాపు కులస్తులు ఐక్యంగా ఉండాలి

**-రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడికి కోదాడలో ఘన సన్మానం**

కోదాడ, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర): మున్నూరు కాపు కులస్తులంతా ఐక్యంగా ఉండాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పూటం పురుషోత్తమరావు పటేల్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికై కోదాడకు తొలిసారిగా వచ్చిన సందర్భంగా స్థానిక మున్నూరు కాపు సంఘం నాయకులు ఆయనను అభినందిస్తూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు కులస్తులు ఎవరు ఏ పార్టీలో ఉన్నా రాజకీయాలకు అతీతంగా అంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్ట జగన్మోహన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, కార్యదర్శి ఇందూరి తిరుపతి పటేల్, నాయకులు పాలేటి రామారావు, మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్, మాజీ ఎంపీపీ బండ్ల కోటయ్య, సన్నీరు మురళి, పోరా వెంకటేశ్వర్లు, కస్తూరి రాములు, ఆవుల రంగారావు, పసుపులేటి నరసింహారావు, వి వీరాంజనేయులు, పొట్ట కిరణ్, భూతం రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు పనిచేయాలి.



**నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి.**

**గ్రామాలలో నెలకొన్న మౌలిక వసతులపై దృష్టి సారించాలి.**

**నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచుల సన్మాన కార్యక్రమంలో**

**. దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే. డాక్టర్ వంశీకృష్ణ**

అచ్చంపేట డిసెంబర్ 19: (విజన్ ఆంధ్ర) అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల గ్రామాల నుండి నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, ఉపసర్పంచులకు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ బాధ్యతలు విధులు నిర్వహణ మొదలైన వాటిపై సర్పంచులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు బాధ్యతయుతంగా పనిచేయాలి, గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని ఈ సందర్భంగా ఆదేశించారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వపరంగా నా పరంగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామికి ఘన సన్మానం



చేవెళ్ల,డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర): ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అంతారం గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన జుట్టు రామస్వామిని అంతారం అయ్యప్ప మాల దీక్ష తీసుకున్న స్వాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామాభివృద్ధి దిశగా అంకితభావంతో పనిచేయాలని కోరారు. గ్రామ ప్రజల విశ్వాసాన్ని చూరగొని సర్పంచ్‌గా ఎన్నికైన జుట్టు రామస్వామి మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంతారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ బాబు, దామరాగిద్ద గోపాల్, నాగారం ప్రవీణ్, జుట్టు సుధాకర్, ఏ. రాజశేఖర్, సిహెచ్. రమేష్, సి. స్నేహిత్, జి శేఖర్, ఎం. నవీన్ గౌడ్, పి.సాయి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు అక్కిరాజు వెంకట్రావు

**-వెంకట్రావ్ మృతి కోదాడ పబ్లిక్ క్లబ్ కు తీరని లోటు**



కోదాడ, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర): కోదాడ పబ్లిక్ క్లబ్ అభివృద్ధిలో అక్కిరాజు వెంకట్రావు చేసిన సేవలు చిరస్మరణీయమని క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గాయం పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబులు అన్నారు. శుక్రవారం పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన క్లబ్ శాశ్వత సభ్యుడు అక్కిరాజు వెంకట్రావు చిత్రపటానికి సభ్యులు అంతా కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ చింతలపాటి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఓరుగంటి రవి, మేకల వెంకటరావు, హరిబాబు చింతలపాటి శ్రీను పోటు రంగారావు, వేనేపల్లి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే.

పరిగి, డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర ): హైదరాబాద్, జూబ్లిహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయానికి అభినందనలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు 206 స్థానాలకు గాను 137 స్థానాల్లో గెలవడం జరిగిందని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకెళ్లారు. ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, వికారాబాద్ జిల్లాలో నియోజక వర్గాల వారిగా అధిక కాంగ్రెస్ పార్టీ సర్పంచులు పరిగి నియోజకవర్గంలో గెలవడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాల పట్ల ఎమ్మెల్యేని ముఖ్యమంత్రి అభినందించారు. నియోజకవర్గంలోని పలు సమస్యలపై అభివృద్ధి పనుల గురించి చర్చించించడం జరిగిందన్నారు.





## నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం చేసిన విశ్వబ్రాహ్మణ సంఘం

షాబాద్, డిసెంబర్19 (విజన్ ఆంధ్ర) షాబాద్ మండలంలో సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లుగా గెలిచిన అభ్యర్థులను విశ్వబ్రాహ్మణ సంఘము తరఫున సన్మానం చేశారు.వారిలో షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, ఉపసర్పంచ్ దండు రాహుల్, దామర్లపల్లి ఉపసర్పంచ్ దయాకర్ చారి, కొమరబండ వార్డ్ మెంబెర్ నరహరిచారి, తాళ్లపల్లి వార్డ్ మెంబెర్ మాధవచారి , షాబాద్ వార్డ్ మెంబెర్ కమ్మరి ధనలక్ష్మిశ్రీనివాస్ చారి, మద్దూరు వార్డ్ మెంబెర్ మానస నాగరాజు చారి, చందన్ వెల్లి వార్డు సభ్యులు శిరీష రాఘవాచారి వారికి సంఘం తరఫున సన్మానం చేశార.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రమేష్ చారి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఆంజనేయులు, రామాచారి, పరమేష్ చారి, సుదర్శన్, వెంకటేష్,రవి చారి, మధుసూదన్ చారి, నరసింహ చారి, రజిని, కన్నయ్య చారి, కరుణాకర్ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జుక్కల్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడిగా గంగాధర్....

జుక్కల్/ డిసెంబర్19( విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ మండలంలో బి.ఆర్ఎస్ మండల స్థాయి కార్యకర్తల సమావేశం గురువారము జుక్కల్ మండల కేంద్రంలో నిర్వహించగా జుక్కల్ మాజీ శాసనసభ్యులు హనుమంత్ సిందే పాల్గొన్నారు ఈ సమావేశం ఏర్పడి బొల్లి గంగాధర్ ను బి ఆర్ఎస్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తమపై నమ్మకంతో బి ఆర్ఎస్ మండల అధ్యక్షునిగా నియమించినందుకు తాను గ్రామస్థాయి నుండి బి ఆర్ఎస్ పార్టీ ఇంకా బలోపేతానికి కృషి చేయడమే కాకుండా ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా పోరాటం చేయడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు జుక్కల్ మండల్ అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వంతో తమ పోరాటము కొనసాగిస్తాననిఈ సందర్భంగా జుక్కల్ మండల కార్యకర్తలకు చెప్పారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా - మాణిక్యారం సర్పంచ్ భూక్యా పద్మ



కారేపల్లి,డిసెంబర్ 19(విజన్ ఆంధ్ర) గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని మాణిక్యారం నూతన సర్పంచిగా ఎన్నికైన భూక్యా పద్మ వాచ్య అన్నారు.కారేపల్లి మండలం మాణిక్యారం సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించిన పద్మ శుక్రవారం మాట్లాడుతూ తాము ఆది నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పార్టీని విడ లేదన్నారు. గత సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో రెండు సార్లు అపజయం పాలైనా, ఆర్థికంగా నష్టపోయినా, చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో, ఈసారి ఎన్నికల బరిలో నిలబడ్డామన్నారు. ఈ ఎన్నికలలో తనను మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్క ఓటరుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తమను వెన్ను తట్టి ప్రోత్సహించి, తమ గెలుపుకు ఎనలేని కృషి చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు, అదేవిధంగా తమ గెలుపుకు పూర్తిగా సహకరించిన రాష్ట్ర యువజన నాయకుడు యడ్లపల్లి సంతోష్, మాణిక్యారం గ్రామ శాఖ అధ్యక్షుడు చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న) తో పాటు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు శుభాకాంక్షలు మండల అధ్యక్షులు గంగాధర్

### కాంగ్రెస్ పార్టీ, గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేయాలి

జుక్కల్/డిసెంబర్ 19( విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాధర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా గెలిచిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు, ఆయా గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేయాలని పేర్కొన్నారు. నూతన సర్పంచులు ఎప్పటికీ గ్రామాలలో అందుబాటులో ఉండి గ్రామ సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో నిధులు తీసుకువచ్చి పార్టీలకు అతీతంగా పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామపంచాయతీలను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలన్నారు.

### నేడు దాంగల విద్యుత్ సరఫరాలో

## స్వల్ప అంతరాయం

### ట్రీ ట్రిమ్మింగ్, నిర్వహణ పనుల కారణంగా పలు ప్రాంతాల్లో పవర్ కట్



కొంపల్లి, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర), ట్రీ ట్రిమ్మింగ్, విద్యుత్ నిర్వహణ పనుల నేపథ్యంలో డిసెంబర్ 20, 2025 శనివారం దులపల్లి, కొంపల్లి సబ్‌స్టేషన్‌ల పరిధిలోని పలు 11 కేవీ ఫీడర్లలో తాత్కాలిక విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. దులపల్లి సబ్‌స్టేషన్ పరిధి..11 కేవీ దులపల్లి ఫీడర్ సమయం: మధ్యాహ్నం 3:30 నుంచి 4:00 వరకు ప్రభావిత ప్రాంతాలు: సాయిబాబా టెంపుల్ రోడ్, కృష్ణానగర్, జీపి రోడ్, రేషన్ షాప్ రోడ్, ఎస్సీ కాలనీ, అశోక విలాస్ ఫేజ్%–%1, దులపల్లి గ్రామం. 11 కేవీ ఐడీఏ%–%1 ఫీడర్.. సమయం: మధ్యాహ్నం 3:30 నుంచి 4:00 వరకు 11 కేవీ ఐడీఏ%–%2 ఫీడర్.. సమయం: ఉదయం 10:30 నుంచి 11:00 వరకు ప్రభావిత ప్రాంతాలు: చౌదరి కాంటా లైన్, ఎస్వీఎస్ కాంటా లైన్, మజీద్ లైన్, భారత్ పెట్రోల్ బంక్ లైన్, ఓపీ ఎస్వీఎస్ కాంటా లైన్, న్యూ స్టీల్ సిటీ లైన్, రోడ్డు నెంబర్లు 5 %ు% 14.. కొంపల్లి సబ్‌స్టేషన్ పరిధి బీ11 కేవీ అపర్ణ ఫీడర్ సమయం: ఉదయం 10:30 నుంచి 11:00 వరకు ప్రభావిత ప్రాంతాలు: దులపల్లి క్రాస్ రోడ్ నుంచి రాజధాని దాబా హైవే రోడ్, అపర్ణ వెంచర్స్, డిలీట్ అపార్ట్‌మెంట్స్, మైకాసా లైన్, 11 కేవీ గార్డెన్ సొసైటీ ఫీడర్‌బీ సమయం: ఉదయం 10:30 నుంచి 11:00 వరకు ప్రభావిత ప్రాంతాలు: జయభేరి బ్యాంక్ కాలనీ, గార్డెన్ సొసైటీ, అపార్ట్‌మెంట్స్, హైవిజన్ అపార్ట్‌మెంట్స్, ఉమామహేశ్వర కాలనీ, శ్రీనివాస్ కాలనీ..ఈ తాత్కాలిక అంతరాయాన్ని వినియోగదారులు సహకరించాలని, పనులు పూర్తైన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని విద్యుత్ శాఖ ఏఈ (ఓపీ), కొంపల్లి తెలిపారు.

# ఏనుగు రవీందర్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలి

### స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపిన నియోజవర్గ ప్రజలు.....

### టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బాన్సువాడ నియోజకవర్గ నీకి వెళ్ళకూడదు అని చెప్పిన రావడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించిన పోచారం భాస్కర్ రెడ్డి.........



బాన్సువాడ డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర). ఏనుగు రవీందర్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నారో చెప్పాల్సిన అవసరం ఉందని శుక్రవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సవాల్ విసిరారు. బాన్సువాడ పట్టణ కేంద్రం లో తన నివాసం వద్ద స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. బాన్సువాడ నియోజకవర్గం లో మొదటి, మూడవ విడత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 137 గ్రామ పంచాయితిల లో 106 గ్రామ పంచాయతీ లలో పోచారం బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా ఎన్నికయ్యారు. పోచారం, కాసుల బాలరాజు సహకారం తో నియోజకవర్గంలో 81% సర్పంచు లు పోచారం బలపరిచిన అభ్యర్థులు సర్పంచు లుగా ఎన్నికయ్యారు, ఇంత మంది సర్పంచులను గెలిపించారంటే ఆది నియోజక వర్గ ప్రజలకు పోచారం గారిపై ఉన్న నమ్మకం అని తెలిపారు.

మిగిలిన స్థానాల్లో రెబెల్ గా ( ఏనుగు వర్గం ) 16 మంది, బి ఆర్ ఎస్ పార్టీ తరపున 4 గురు, బీజేపీ పార్టీ తరపున 6 గురు సర్పంచ్ లుగా గెలుపొందారు. బాన్సువాడ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ లేదు, ఇక ఉన్నది ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం, వారు కూడా నియోజకవర్గం మొత్తంలో 16 మంది సర్పంచులు మాత్రమే గెలుపొందారు, అంటే పోచారం పై నియోజకవర్గ ప్రజలకు ఎంతగా నమ్మకం ఉందో అర్థం చేసుకోవాలి. రాష్ట్రం లోనే బి ఆర్ ఎస్ పార్టీ తరపున అతి తక్కువ సర్పంచ్ స్థానాలు గెలిచారంటే ఆది బాన్సువాడ నియోజకవర్గం లోనే, అత్యధికంగా గెలుపొందిన సర్పంచులు అంటే బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం బలపరిచిన సర్పంచులే అని తెలిపారు. ఏనుగు రవీందర్ రెడ్డి విషయానికి వస్తే నువ్వు మమ్మల్ని అడగడం కాదు అసలు నువ్వు ఏ పార్టీ లో ఉన్నావో ఆది చెప్పాలి ముందు, ఎందు కంటే బాన్సువాడ లో 7 మండల కేంద్రాలలో నువ్వు బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారు అన్నావు, మరి రెండు బీజేపీ, రెండు బి ఆర్ ఎస్, రెండు పోచారం బలపరిచిన అభ్యర్థులు మరి నువ్వు బలపరిచిన అని చెప్తున్నావ్ కదా అంటే బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలకు మద్దతు తెలిపినట్టే కదా అని తెలిపారు.

బాన్సువాడ నియోజకవర్గంలో చాలా వరకు సర్పంచ్ స్థానాల్లో రెబెల్ గా అభ్యర్థులను బరిలో ఉంచి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తి ఏనుగు రవీందర్ రెడ్డి, బీర్కూర్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ తరపున సర్పంచ్ గా గెలిచిన వ్యక్తిని కలిసి శాలువాతో సన్మానిస్తావు అంటే బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల కు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసినట్టే కదా. నీ సొంత గ్రామం లో నే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్ గా గెలుపొందడం జరిగింది, అంటే నీ సొంత గ్రామం లోనే గెలిపించు కోలేనోడివి ఇక్కడికి వచ్చి ఏం గెలిపిస్తావ్ ? అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బాన్సువాడ నియోజకవర్గాని కి వెళ్ళకూడదు అని నిన్ను ఆదేశించిన సిగ్గు లేకుండా ఇంకా ఇక్కడే తిరుగుతున్నావు, ఇప్పటికైన నిన్ను బాన్సువాడ నియోజకవర్గంలో నమ్మేవారు లేరని తెలుసుకో అని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ మాజీ ఉప సర్పంచ్



## బోథ్ నియోజకవర్గంలో గులాబీ జోష్

### రానున్న ఎన్నికల గెలుపే లక్ష్యంగా అడుగులు

### కండువాలు కప్పి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ దాసరి లింగన్న తో పాటు ముసుకు వైసప్ రెడ్డి, కొప్పుల చిన్న మల్లయ్య, పెద్ద మల్లయ్య, నడిపి మల్లయ్య, కుమ్మరి లింగన్న, గడ్డం వినోద్ కుమార్, కొమ్ముల మధు, బెతవార్ శ్రీనివాస్, దాసరి భూమన్న శుక్ర వారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేస్తున్న సేవను ఆహ్వానించి వారి అడుగుజాడల్లో సుంకిడి గ్రామ అభివృద్ధిలో భాగమవుతారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కష్టపడ్డ ప్రతీ కార్యకర్తలను గుర్తించేది బీఆర్ఎస్ పార్టీనే అని, అందరూ పార్టీ బలోపేతం కోసం కష్టపడితే పార్టీ పేరే అధికారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, సర్పంచ్ మగ్గిడి నర్సమ్మ ప్రకాష్, ఉప సర్పంచ్ జాదవ్ అజయ్, నాయకులు అభిరాం రెడ్డి, గ్రామ కమిటీ పెండపు మహేందర్, మేకల వెంకన్న, ఆశన్న యాదవ్ ఉన్నారు.

# నేడు కడప లో వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ




## వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు

కడప,డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర)కడప నగరంలోని కడప,తిరుపతి బైపాస్ సర్కిల్లో ఈ నెల 21 ఆదివారం ఉదయం 10 గంటలకు స్వాతంత్ర సమరయోధుడు, వడ్డెర జాతి ఆణిముత్యం వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసులు (సింహాద్రి) తెలిపారు. శు క్రవారం నగరంలోని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవరెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస రెడ్డి లు హాజరవుతారని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ దేరంగుల రమణయ్య, ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట వెంకటసుబ్బయ్య లు విచ్చేస్తారని తెలిపారు. కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బత్తల జానకిరామ్, కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు బత్తల లింగమూర్తిలు పాల్గొంటారని తెలిపారు. అనంతరం అనంతరం బత్తల లింగమూర్తి మాట్లాడుతూ ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసులు ( సింహాద్రి) వహిస్తారని తెలిపారు. వడ్డెరల ఆత్మగౌరవానికి ప్రత్యేకంగా నిలిచిన వడ్డే ఓబన్న1807 జనవరి 11న కర్నూలు జిల్లా నొస్సం నందు సుబ్బన్న,సుబ్బమ్మ దంపతులకు జన్మించారని చెప్పారు.స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు అని కొనియాడారు.కడపలో వారి విగ్రహాన్ని ప్రతిష్టించడం ద్వారా భావితరాల వడ్డెరలకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ సమావేశంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట వెంకటసుబ్బయ్య, గౌరవ అధ్యక్షులు బత్తల జానకిరామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తల వెంకట్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బండారు మల్లికార్జున కోశాధికారి గంపా శివ, నగర అధ్యక్షులు రాయచోటి సుబ్రహ్మణ్యం, బత్తల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# బోథ్ లో ఖాళీ అవుతున్న బీజేపీ



## మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు బీఆర్ఎస్ లో చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని కౌట గ్రామానికి చెందిన బిజెపి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు, రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు, తాజా మాజీ విడిసి చైర్మన్ బదాల శ్రీకాంత్ రెడ్డి మరియు తాజా మాజీ వార్డ్ మెంబర్లు సింగడి పవన్ రెడ్డి, నోముల నరేష్ రెడ్డి, మరియు బీజేపీ సీనియర్ నాయకులు మేర రమణ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ తల్లి దగ్గర ఉంటే ఎంత క్షేమంగా ఉంటుందో తెచ్చిన రాష్ట్రం కేసీఆర్ చేతిలో అంటే క్షేమంగా ఉంటుందని నమ్మి, నియోజకవర్గ అభివృద్ధికి ప్రతిపక్షంలో సైతం పాటు పడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంకల్పాన్ని గౌరవించి శుక్రవారం. బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, భీంరెడ్డి, దనందాస్ రెడ్డి, చెన్ రెడ్డి, మంగల్ ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి, సద్దాం, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ ను కలిసిన పట్నం అవినాష్ రెడ్డి

### - జడ్పీటీసీ,ఎం పి పి స్థానాలు గెలిచి తీరాలి

షాబాద్,డిసెంబర్18(విజన్ ఆంధ్ర) : ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి కలిశారు. గురువారం నగరంలోని ఆయన నివాసంలో అవినాష్ రెడ్డి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కేటీఆర్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...నీకు మంచి భవిష్యత్తు ఉందని అభినందించారు. సర్పంచ్ ఎన్నికల వలె ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లోను షాబాద్ మండలంలో మన సత్తా చాటాలని సూచించారు. షాబాద్ మండలంలో బీఆర్ఎస్ ముందుకు వెళుతున్నదంటే అది నీ వల్లనే జరుగుతున్నదని అవినాష్ రెడ్డిని ఆయన అభినందించారు. రాబోయే రోజులు మనవేనని, నీకు మన పార్టీలో మంచి స్థానం ఉంటుందని భవిష్యత్తు చాలా చక్కగా ఉంటుందని ఆయన అవినాష్ రెడ్డితో తెలిపారు. ఇలాగే ముందుకు వెళ్లాలని, కార్యకర్తలతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. షాబాద్ ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను గెలిచి రావాలని కేటీఆర్ అవినాష్ రెడ్డికి సూచించారు.

## గ్రామ అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం ముఖ్యము...అనంతపూర్ గ్రామ నూతన సర్పంచ్ సిడం హీరబాయి

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలంలోని అనంతపూర్ గ్రామ నూతన సర్పంచ్ సిడం హీరాబాయి దంపతులు కోరారు. అనంతపూర్ గ్రామానికి నూతనంగా సర్పంచ్గా ఎన్నికైన సిడాం హీరాబాయిని బజార్హత్నూర్ మండల ఆదివాసి సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో అందరినీ భాగస్వాములు చేస్తామని తెలిపారు.

# బోథ్ లో మారుతున్న రాజకీయ సమీకరణాలు

### బీజేపీ వార్డు మెంబర్ బీఆర్ఎస్ లో చేరిక

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన ఉప సర్పంచ్

### రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ కి డిపాజిట్లు గల్లంతు చేస్తాం



నేరడిగొండ,డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ నేరడి గొండ మండలంలోని లింగట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పవార్ విజయ్ ఉప సర్పంచ్ గా గెలుపొంది శుక్ర వారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా బీజేపీ నాయకులు, లింగట్ల వార్డు మెంబర్ సంతోష్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి చేసే పార్టీలో ఉ ంటే అభివృద్ధిలో భాగమవుతారని, గ్రామ సమస్యలపై పోరాడాలని గ్రామానికి ఏ అవసరం ఉన్న ఒక అన్నలా నెరడిగొండలో మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ కిషోర్ తదితరులు ఉన్నారు.

## కరణ్ వాడి సర్పంచ్ ని సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

నేరడిగొండ, డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నివాసం లో బీంపూర్ మండలం లోని కరణ్ వడి గ్రామ నూతన సర్పంచ్ సిడం విలాస్ ఉప సర్పంచ్ లక్ష్మణ్ వార్డ్ మెంబర్స్ అక్షయ్ , భారత, కృష్ణ, సవిత, దేవదాస్ని శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన వెంట నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# తపస్ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఏకగ్రీవం




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఆదిలాబాద్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో జరిగింది. ఇటీవల నూతనంగా ఎన్నికైన 16మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కలసి ఎన్నికల అధికారి తిరుకోవెల వామన్ సమక్షంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సునీల్ చౌహాన్ మరియు వలభోజు గోపి క్రిష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఎన్నికల అనంతరం జిల్లా పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు జరుగుతుందని ఎన్నికల పరిశీలకులు తిరుకోవెల వామన్ తెలిపారు.

అనంతరం జిల్లా అధ్యక్షులు సునీల్ చౌహాన్ మాట్లాడుతూ...
ఉపాధ్యాయులకు పిఆర్సి వెంటనే ప్రకటించాలి
పెండింగ్ డీఏ ల ను వెంటనే ప్రకటించాలి
పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి
సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి
పై సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పోరాటానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులందరూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘంలో చేరి సంఘాన్ని బలపరచాల్సిందిగా కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రబారి తిరుకోవెల వామన్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సునీల్ చౌహాన్ వలబోజు గోపికృష్ణ,కుమ్ర యాదవ్ రావ్, బచ్చువార్ నారాయణ, బత్తుల గంగాధర్, కుర్సెంగ జీజాబాయి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# "ఓ పేద విద్యార్థిని భవిష్యత్తు కోసం తన ఆస్తినే ష్యూరిటీగా పెట్టిన హరీష్ రావు"



హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర ): సిద్దిపేటలో పుట్టి పెరిగిన ఓ పేద కుటుంబ యువతి, కష్టపడి ఎంబీబీఎస్ పూర్తి చేసింది. మెడికల్ పీజీ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి సీటు దక్కించుకుంది. కానీ పీజీ ఫీజులకు అవసరమైన రూ.20 లక్షల రుణం కోసం ష్యూరిటీగా పెట్టే ఆస్తి లేక కుటుంబం తీవ్ర ఆందోళనలో పడింది. టైలర్‌గా పనిచేసే తండ్రి ఆదాయం ఇంతటి బాధ్యతను మోయలేదు. లోన్ అందుబాటులో ఉన్నా అది పొందడానికి కావలసిన భూమి, ఇల్లు లేదా ఆస్తి ఏదీ వారివద్ద లేదు. ఈ పరిస్థితి తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ముందుకు వచ్చారు. అమ్మాయి ప్రతిభ, ఆత్మవిశ్వాసం, కష్టం చూసి 20 లక్షల ఎడ్యుకేషన్ లోన్‌కు తన సిద్దిపేట ఇంటినే ష్యూరిటీగా పెట్టారు. బ్యాంక్ అధికారులు స్వయంగా ఆయన వద్దకు వచ్చి అందుబాటులో ఉన్న పత్రాలపై సంతకాలు తీసుకుని, చెక్కును అక్కడికక్కడే విద్యార్థినికి అందజేశారు. అదనంగా, హరీష్ రావు మరొక రూ.1 లక్ష సహాయం కూడా అందించారు.

తర్వాత ఆమె కుటుంబాన్ని ఇంటికి ఆహ్వానించి భోజనం పెట్టి "బాగా చదివి పేదల సేవ చేయాలి" అని ఆశీర్వదించారు.

సిద్దిపేట ప్రజలతో హరీష్ రావుకు ఉన్న బంధం ఎంత గాఢమో, ఏ ఎన్నిక వచ్చినా 70% పైగా ఓట్లు ఎలా వస్తాయో ఈ సంఘటన మరోసారి చాటి చెప్పింది.

# నేడు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం

## ట్రీ ట్రిమ్మింగ్, నిర్వహణ పనుల కారణంగా పలు ప్రాంతాల్లో పవర్ కట్




కొంపల్లి, డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : ట్రీ ట్రిమ్మింగ్, విద్యుత్ నిర్వహణ పనుల నేపథ్యంలో డిసెంబర్ 20, 2025 శనివారం దులపల్లి, కొంపల్లి సబ్‌స్టేషన్‌ల పరిధిలోని పలు 11 కేవీ ఫీడర్లలో తాత్కాలిక విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. దులపల్లి సబ్‌స్టేషన్ పరిధి..11 కేవీ దులపల్లి ఫీడర్ సమయం: మధ్యాహ్నం 3:30 నుంచి 4:00 వరకు ప్రభావిత ప్రాంతాలు: సాయిబాబా టెంపుల్ రోడ్, కృష్ణానగర్, జీపీ రోడ్, రేషన్ షాప్ రోడ్, ఎస్సీ కాలనీ, అశోక విలాస్ ఫేజ్%-%1, దులపల్లి గ్రామం. 11 కేవీ ఐడీఏ%-%1 ఫీడర్.. సమయం: మధ్యాహ్నం 3:30 నుంచి 4:00 వరకు 11 కేవీ ఐడీఏ%-%2 ఫీడర్.. సమయం: ఉదయం 10:30 నుంచి 11:00 వరకు ప్రభావిత ప్రాంతాలు: చౌదరి కాంటా లైన్, ఎస్‌వీఎస్ కాంటా లైన్, మజీద్ లైన్, భారత్ పెట్రోల్ బంక్ లైన్, ఓపీ ఎస్‌వీఎస్ కాంటా లైన్, న్యూ స్టీల్ సిటీ లైన్, రోడ్డు నెంబర్లు 5 %ఆ% 14.. కొంపల్లి సబ్‌స్టేషన్ పరిధి బీ11 కేవీ అపర్ణ ఫీడర్ సమయం: ఉదయం 10:30 నుంచి 11:00 వరకు ప్రభావిత ప్రాంతాలు: దులపల్లి క్రాస్ రోడ్ నుంచి రాజధాని దాబా హైవే రోడ్, అపర్ణ వెంచర్స్, డిలీట్ అపార్ట్‌మెంట్స్, మైకాసా లైన్, 11 కేవీ గార్డెన్ సొసైటీ ఫీడర్‌బీ సమయం: ఉదయం 10:30 నుంచి 11:00 వరకు ప్రభావిత ప్రాంతాలు: జయభేరి బ్యాంక్ కాలనీ, గార్డెన్ సొసైటీ, అపార్ట్‌మెంట్స్, హైవిజన్ అపార్ట్‌మెంట్స్, ఉమామహేశ్వర కాలనీ, శ్రీనివాస్ కాలనీ..ఈ తాత్కాలిక అంతరాయాన్ని వినియోగదారులు సహకరించాలని, పనులు పూర్తైన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని విద్యుత్ శాఖ ఏఈ (ఓపీ), కొంపల్లి తెలిపారు.

# కామారెడ్డి జిల్లాలో 93,302 రైతులు

## - 4 లక్షల 4 వేల 5 14మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## -1027 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ

## - సివిల్ సప్లై డిఎం శ్రీకాంత్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లాలో 93,302 రైతులు నుండి 4 లక్షల 4 వేల 5 14 ధాన్యం సేకరణ చేసినట్లు సివిల్ సప్లై డిఎం శ్రీకాంత్ విజన్ ఆంధ్రాకు తెలిపారు. సేకరించిన ధాన్యముకు 1027 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేసినట్టు తెలిపారు.

కామారెడ్డి జిల్లాలో 150 రైస్ మిల్ ఉండగా అందులో రా రైస్ మిల్లు 106, బైల్డ్ రైస్ బిల్లులు 44 ఉన్నాయన్నారు. 90 శాతం ధాన్యం కొనుగోలు చేసి రైతులకు వారి వారి ఖాతలలో నగదు జమ చేసినట్లు తెలిపారు. మరొక 34 కోట్ల రూపాయలు చెల్లిస్తే 100% పూర్తవుతుందని అన్నారు.

- గత యాసంగి సన్న రకాలకు బోనస్ రాష్ట్ర వ్యాప్తంగా రాలేదని అందులో భాగంగా కామారెడ్డి జిల్లాకు రాలేదు అన్నారు. వర్షాకాలం సన్న రకాలకు బోనస్ తో పాటు రైతుల ఖాతాలో జమ చేసామన్నారు. వ్యవసాయ శాఖ సూచించిన లక్ష్యం 5.98 నుండి 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా వేసిందని వాతావరణ మార్పులతో 4 లక్షల 4 వేల 5 14 ధాన్యం సేకరణ మాత్రమే సేకరించామన్నారు.

# మహాగావ్ సర్పంచ్, ఉపసర్పంచ్ కాంగ్రెస్‌లో పార్టీలో చేరిక

## పార్టీలోకి ఆహ్వానించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క





ఆసిఫాబాద్ నియోజక వర్గం, డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర), కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండలం మహాగావ్ గ్రామపంచాయతీ సర్పంచ్ సెడ్మకి జన్నేరావు, ఉపసర్పంచ్ ఆత్రం భీంరావ్, వార్డు సభ్యులు మెస్రం శ్రీరామ్, మడావి సత్తె షీలా, కోట్నాక్ సురేఖ, కుమ్ర అనుసయ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా అల్లిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీలో చేరిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా చేరిన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క గ్రామస్తులకు భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో అల్లిగూడ గ్రామ పటేల్ సెడ్మకి అర్జున్,పటేల్ గూడా గ్రామ పటేల్ కొడప గంగారాం,జైనూర్ మండల పవర్ గూడా సర్పంచ్ తొడసం రాజేందర్,సీనియర్ నాయకులు ఆత్రం గోవిందరావు,ఆత్రం దౌలత్ రావు, సుద్దాల శ్రీనివాస్, మహేష్,మాజీ సర్పంచ్ వీణ బాయ్, యశ్వంత్ రావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అనాథ పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించిన...మానవత వాదులు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక రిమ్స్ శవాగారం లో ఆచూకీ తెలియని పూర్తిగా సగం పార్థివ దేహం గురించి జైనథ్ ఎస్. ఐ సమాచారం ఇవ్వగా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గల స్థానిక బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, మానవ సేవే మాధవ సేవ స్వచ్ఛంద సంస్థకు చెందిన సిరుపతివార్ శ్రీనివాస్ లు హిందూ సాంప్రదాయం ప్రకారం జిల్లా కేంద్రం లో గల తిరుపల్లి లోని హిందూ స్మశాన వాటికి లో అంత్యక్రియలు నిర్వహించారు..జిల్లా కేంద్ర యువకులు,ఇతర స్వచ్ఛంద సంస్థల అధ్యక్ష ఉపాధ్యక్ష సభ్యులు బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, మానవ సేవే మాధవ సేవ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష, ఉపాధ్యక్ష, మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యుడు సిరుపతి వార్ శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక ఉత్సవంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



చిత్తూరు, డిసెంబర్ 19 ( విజన్ ఆంధ్ర ) : తమిళ సంవత్సర శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా.. చిత్తూరు పొన్నియమ్మ గుడి వీధిలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక ఉత్సవంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. అర్చకులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్. అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నీరజాక్షులు నాయుడు, భాజాపా నాయకులు అట్లూరి శ్రీనివాసులు, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, పార్టీ నాయకులు జి.హరిబాబు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## టూరిజం ప్లేస్ లు చూపెట్టండి - ప్రైజ్ లు పట్టండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, ప్రతినిధి : జిల్లాలో దాగి ఉన్న పర్యాటక అందాలను ఫొటోలు, వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారీ నగదు బహుమతులు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుధీర్ రెడ్డి తో కలిసి '100 వీకెండ్ వండర్స్' పోస్టర్ను ఆవిష్కరించారు. ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, కుటుంబాలు వారాంతాల్లో వెళ్లేందుకు కొత్త ప్రదేశాలను అన్వేషిస్తుంటారని, ఈ నేపథ్యంలోనే 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో ఒక పోటీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పెద్దగా తెలియని జలపాతాలు, పురాతన దేవాలయాలు, ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించి, వాటి వివరాలతో ఒక కాఫీ టేబుల్ బుక్ రూపొందించడమే ఈ పోటీ లక్ష్యమని పేర్కొన్నారు. నేచర్, వైల్డ్ లైఫ్, ఆర్ట్ అండ్ కల్చర్, హెరిటేజ్, వాటర్ బాడీస్, వంటకాలు, ఫామ్ స్టేస్, రిసార్ట్స్, స్పిరిచువల్, అడ్వెంచర్ వంటి 10 విభాగాల్లో ఎంట్రీలు పంపవచ్చని అన్నారు. ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించి 3 మంచి ఫొటోలు, 60 సెకన్ల వీడియో, ఆ



సమాచారాన్ని పోస్టర్లో పేర్కొన్న గూగుల్ ఫామ్ లేదా సోషల్ మీడియా ఎకౌంట్లకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. ఉత్తమ ఎంట్రీలకు ఫస్ట్ ప్రైజ్ రూ. 50 వేలు, సెకండ్ ప్రైజ్ గారూ. 30 వేలు, థర్డ్ ప్రైజ్ గారూ. 20 వేలు అందిస్తామన్నారు. కన్సోలేషన్ బహుమతు లుగా హరిత హోటల్స్ లో ఉచిత బస కల్పిస్తారని వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 5లోపు ఎంట్రీలు పంపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంచలన నిర్ణయం తీసుకున్న తెలంగాణ సర్కార్..

## -ఆ పదవులు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ..

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) డిసెంబర్ 19 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (%ూాజూ%) చైర్మన్లు, డైరెక్టర్లతో కూడిన పాలకవర్గాలను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు తొమ్మిది జిల్లాలకు చెందిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల (%ణజజదీ%) పాలకవర్గాలను కూడా తొలగిస్తూ శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని సహకార రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి.

పదవీకాలం ముగింపు..

రాష్ట్రంలోని సహకార సంఘాలకు గత ప్రభుత్వం హయాంలో 2020 ఫిబ్రవరి 13న ఎన్నికలు జరిగాయి. నిబంధనల ప్రకారం ఐదేళ్ల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరితోనే ముగిసింది. అయితే, పరిపాలనాపరమైన కారణాల దృష్ట్యా అప్పట్లో ప్రభుత్వం వీరి పదవీకాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించింది. ఆ పొడిగింపు గడువు కూడా ఆగస్టు 14వ తేదీతోనే పూర్తి కావడంతో, ప్రస్తుత ప్రభుత్వం పాత పాలకవర్గాలను పూర్తిగా రద్దు చేస్తూ తుది నిర్ణయం తీసుకుంది.

రైతు సంక్షేమంలో సహకార సంఘాల పాత్ర..

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార సంఘాలు వెన్నెముక వంటివి. రైతులకు అవసరమైన తక్షణ సాయాన్ని అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. సాగు అవసరాల కోసం రైతులకు స్వల్పకాలిక , మధ్యకాలిక రుణాలను అందజేయడం చేస్తుంటాయి. వీటితో పాటు.. సొసైటీల ద్వారా సబ్సిడీపై నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతులకు సరఫరా చేస్తాయి. ప్రభుత్వం మద్దతు ధరతో చేపట్టే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో పీఏసీఎస్ కీలక బాధ్యత వహిస్తుంది. కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే వ్యవసాయ అనుబంధ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కూడా దీని బాధ్యత.

పర్సన్ ఇన్ చార్జ్ (%ూ×జ%) పాలన దిశగా..

పాలకవర్గాల రద్దు నేపథ్యంలో.. పీఏసీఎస్, డీసీసీబీల నిర్వహణ స్తంభించకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. తదుపరి ఎన్నికలు నిర్వహించే వరకు లేదా కొత్త ఉత్తర్వులు వచ్చే వరకు ఈ సంస్థల బాధ్యతలను పర్సన్ ఇన్ చార్జ్ (%ూవతీంశీఅ ×అ జష్ఘతీస్త్రవ%) కమిటీలకు లేదా ప్రభుత్వ అధికారులకు అప్పగించనున్నారు. ముఖ్యంగా తొమ్మిది జిల్లాల డీసీసీబీలకు జిల్లా కలెక్టర్లను బాధ్యులుగా నియమించడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో సహకార ఎన్నికలకు మార్గం సుగమం కానుంది. కొత్త జిల్లాల ప్రాతిపదికన ఈ సంఘాలను పునర్వ్యవస్థీకరించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది.

# నూతన ప్రజాప్రతినిధులను సన్మానించిన... ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ

ఆసిఫాబాద్ ,డిసెంబర్ 19, (విజన్ ఆంధ్ర) కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా,ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ఆసిఫాబాద్, రెబ్బన,తిర్యాణి,సిర్పూర్ యూ,లింగాపూర్ మండలాల్లో పలు గ్రామ పంచాయతీల ఎన్నికలలో విజయం సాధించిన నూతన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్ శుక్ర వారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.

రెబ్బన మండలంలి: ఖైరిగాం, కొమురవెల్లి, గోలేటి, నారాయణపూర్,జక్కులపల్లి

ఆసిఫాబాద్ మండలంలి: మాలాన్ గొంది, ఆడదస్నాపూర్

తిర్యాణి మండలంలి:భీంజీ గూడ

లింగాపూర్ మండలంలి:కంచన్ పల్లి, గుమ్నూర్ బి

సిర్పూర్ యూ మండలంలి:బురునూర్ గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే కోవ లక్ష్మీ , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మర్సకోల సరస్వతి శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తె%ఔ19/12, 4:24?జూఎరి ఛ్మీతీవఅఎవతీ ాఇఅతీ%: బంగారు పాల్యం డిసెంబర్ 19 విజన్ ఆంధ్ర ప్రతినిధి బంగారుపాలెం మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు అందిస్తున్న స్మార్ట్ ఫోన్ లను అంగనవాడి కార్యకర్తలకు పూతలపట్టు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల తాసిల్దార్ షబ్బీర్ భాష బంగారుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎంపీ ధరణి ప్రకాష్ హేమచంద్ర నాయుడు సొసైటీ చైర్మన్ జనార్ధన్ తెలుగుదేశం ప్రచార కార్యదర్శి అలాగే తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు బంగారుపాలెం సిఐ కత్తి శ్రీనివాసులు మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగిందాలిపారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# వెన్నుపోటు రాజకీయాల వల్లే పార్టీకి నష్టం

## 15-20 స్థానాలు గెలిచే అవకాశం ఉన్న కొందరి తీరు వల్ల ఓటమి

### అధిష్ఠానానికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తాం

### వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నంది హిల్స్ లోని తన నివాసంలో శుక్రవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల తో పోలిస్తే గ్రామపంచాయతీ ఎన్నికల్లో 35.09 శాతం కాంగ్రెస్ పార్టీకి ఆదరణ లభించిందని పేర్కొన్నారు. 80 స్థానాలతో పాటు మరో 15 %-% 20 సర్పంచ్ స్థానాలు గెలిచే అవకాశం ఉన్న సీనియర్ నాయకులమని చెప్పుకుంటున్న కొందరి వెన్నుపోటు రాజకీయంతో ఓటమిపాలయ్యామని అసహనం వ్యక్తం చేశారు. తనపై కోపం ఉంటే ఎదురుగా నాతో చూసుకోవాలి కానీ కార్యకర్తలపై వెన్నుపోటు రాజకీయాలు చేస్తూ రాక్షసానందం పొందడం ఏంటని ప్రశ్నించారు. సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాలపై అధిష్ఠానానికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గంలో 140 గ్రామపంచాయతీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 51 శాతం బీసీలకు కేటాయించి బీసీలపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నామని తెలిపారు. నియోజకవర్గంలో జరిగిన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు రుజువు చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించిన ప్రజలందరికీ, కష్టపడి పనిచేసిన ప్రతి నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడి కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్‌లు



బంగారు పాల్యం డిసెంబర్ 19 విజన్ ఆంధ్ర ప్రతినిధి బంగారుపాలెం మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు అందిస్తున్న స్మార్ట్ ఫోన్ లను అంగనవాడి కార్యకర్తలకు పూతలపట్టు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల తాసిల్దార్ షబ్బీర్ భాష బంగారుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎంపీ ధరణి ప్రకాష్ హేమచంద్ర నాయుడు సొసైటీ చైర్మన్ జనార్ధన్ తెలుగుదేశం ప్రచార కార్యదర్శి అలాగే తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు బంగారుపాలెం సిఐ కత్తి శ్రీనివాసులు మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# అక్రమ షెడ్లపై అధికారుల చర్యలు శూన్యం



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) డిసెంబర్ 19: కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ప్రాంతాల్లో అనుమతి లేని అక్రమ షెడ్లు భారీగా పెరిగిపోతున్నాయి జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా షెడ్లను చేపడుతున్న నిర్మాణదారులపై సంబంధిత అధికార విభాగం చర్యలు చేపట్టకపోవడంతో ఇక్కడ చూసిన అక్రమశీల సంఖ్య పెరుగుతుంది ఎప్పుడైనా ఎక్కడైనా అక్రమ షెడ్లలో ప్రమాదాలు సంభవించిన సమయంలో అన్ని విభాగాల అధికారులు వాలిపోయి అక్రమ షెడ్యూల్ నిర్మాణాలు తప్పంటూ ఉపన్యాసాలు ఇస్తారు అక్రమ షెడ్ల నిర్మాణాల సంఖ్య పెరగడంలో టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారం పూర్తిస్థాయిలో ఉందని స్థానికులు తెలుపుతున్నారు. కుకట్ పల్లి డివిజన్లోని పాపారాయుడు నగర్ లో కొనసాగుతున్న అనుమతి లేని అక్రమ షెడ్ల నిర్మాణాలు అందుకు ఉదాహరణగా తీసుకోవచ్చు . ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ప్రజల ఫిర్యాదులను కనీసం పట్టించుకోకుండా విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు ప్రభుత్వం ప్రమోషన్ల పేరుతో ఉద్యోగాలను మరింత భద్రత కల్పించడం ఆస్యాస్పదంగా ఉంది . ఒక్క సర్కిల్ లోనే అనుమతి లేని అక్రమ నిర్మాణాలను అక్రమ షెడ్లను కట్టడి చేయలేని టౌన్ ప్లానింగ్ విభాగం లోని పక్క నియోజకవర్గమైన కుత్బుల్లాపూర్ సర్కిల్ కు సైతం అధికారిగా నియమించడం హాస్యాస్పదంగా ఉందని పలువురు వాపోతున్నారు. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో చేపడుతున్న అక్రమ షెడ్లతో ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉన్న అందిన గాడికి దండుకుంటున్న అధికారుల సహకారంతో రోజురోజుకు షెడ్ల సంఖ్య పెరుగుతూనే ఉన్నాయి. పాపారాయుడు నగర్ లో అక్రమ షెడ్లలో ఇప్పటికే ఓ చికెన్ మార్ట్ వైన్స్ టీ స్టాల్ కొనసాగుతున్న కొత్తగా మరో అక్రమ షెడ్డు నిర్మాణంలో ఉంది అక్రమ షెడ్లు వాణిజ్య వ్యాపార కేంద్రాలుగా తయారు కావడంతో ఏ సమయాన ఏ ప్రమాదం పొంచి ఉంటుందోనన్న భయాన్ని కాలనీవాసులు వ్యక్తం చేస్తున్నారు వ్యాపారాలు చేపడుతున్నారన్న ఫిర్యాదులను అందుకుంటున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు వారిపై చర్యలు తీసుకోవడం మానేసి వారి వద్ద అందిన గాడి దండుకుంటూ అక్రమ షెడ్లకు అనుమతిని ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ఉన్నతాధికారులు మేలుకొని అనుమతి లేని ప్రమాదకర అక్రమ షెడ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కొత్త పాత అని తేడా లేకుండా నిబంధనలు ఉల్లంఘించిన షెడ్లను తక్షణమే తొలగించాలని పలువురు కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రమాదాలు జరగకముందే సరైన చర్యలు తీసుకొని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించాలని వారు పేర్కొంటున్నారు

# తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

### : నాయినేని చంద్రకాంత్ రావు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) డిసెంబర్ 19: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నేత నాయినేని చంద్రకాంత్ రావు తెలిపారు. ఆల్విన్ కాలనీ ఫేస్ 1 కి చెందిన పలువురు మహిళలు శుక్రవారం చంద్రకాంత్ చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులకు అందేలా చూడాలని చంద్రకాంత్ రావు తెలియజేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన ఉమా యాదవ్, నీరజ, లక్ష్మి, మంజుల,వెంకటలక్ష్మి, టీ. మంజుల, యామిని, మంగ, ప్రసన్న గీత, యోగిత, అరుణ కుమారి, పుష్పలత, శిరీష గాయిత్రి, సుధా, భవాని, సునీత, రేణుక శ్రావణి , వనజ లతో పాటుగాసీనియర్ నేతలు సంజీవ్ రెడ్డి, లక్ష్మి నర్సయ్య, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే విపత్తులను నివారించవచ్చు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

వనపర్తి, ప్రతినిధి : ముందస్తు అప్రమత్తత, సంసిద్ధత ద్వారానే విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం, ప్రకృతి విపత్తులు (వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు) నుంచి చేపట్టే రక్షణ చర్యలు, మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి)హోఅధికారులు మేజర్ జనరల్ సుధీర్ బల్, సయ్యద్ అటా హస్నేన్ తో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ, ఆస్తి నష్టాలు నివారించగలుగుతామని చెప్పారు.హోహోపరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ, సంసిద్ధతపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఖీమ్యా నాయక్ తో కలిసి హాజరయ్యారు.హోహోవైపరీత్యాల సమయంలో సమాచార




మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. లైన్ డిపార్ట్మెంట్ ల అధికారులు అందరూ సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. హోఅత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డీఆర్ఎఫ్ బృందాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.హోఅనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.హోహోఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. విపత్తుల కారణంగా ఎటువంటి నష్టాలు కలుగకుండా సిద్ధంగా ఉన్నామని అన్నారు.హోహోవిస్తృతంగా ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.హోహోసమావేశంలో అన్ని లైన్ డిపార్ట్మెంట్ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.